# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
14-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 142


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# కాంగ్రెస్‌తో సిపిఐ కటీఫ్!

## గులాబీ పార్టీతో జతకట్టేందుకు నిర్ణయం

### హస్తం పార్టీ మిత్ర ధర్మం పాటించకపోవమే కారణం

తెలంగాణలో సిపిఐ కాంగ్రెస్ కూటమి నుంచి తప్పుకోనుందా? తిరిగి కెసిఆర్ వైపు ఆ పార్టీ చూస్తోందా? హస్తం పార్టీతో కటీఫ్ చెప్పడం ఖాయమా? అనే బలమైన చర్చ నడుస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యలు చూస్తుంటే ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుతోంది.




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** మొన్నటి ఎన్నికల్లో పొత్తు: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుంది సిపిఐ. ఆ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గంలో గెలిచింది సిపిఐ. అయితే కొద్ది కాలం కిందట జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోను కొత్తగూడెం మున్సిపల్

- మిగతా 3వ పేజీలో



# కడపలో టిడిపికి షాక్!


పార్టీకి రెడ్డప్ప గారి దంపతులు గుడ్ బై

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికకు నిర్ణయం

పాలిటికల్ వర్గాల్లో జోరుగా ప్రచారం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో ఓ రాజకీయ సంచలనం నమోదు కానుందా? రాయలసీమలో కీలకమైన టిడిపి నేతలు

- మిగతా 2,3వ పేజీలో



# అమరావతికి గ్లోబల్ ప్రచారం!

ప్రసిద్ధ న్యూయార్క్ టైమ్స్ లో ప్రత్యేక కథనం

అంతర్జాతీయ మోడల్ నగరం అంటూ ప్రస్తావన

చంద్రబాబు దార్శనికతపై పొగడ్తల వర్షం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

అమరావతి రాజధాని.. ఏపీ ప్రజల కలల సౌధం. ఎన్నెన్నో ఆశలతో అమరావతి పునర్నిర్మాణం ప్రారంభం అయింది. ఇతర ప్రాంతాలకు మార్గం సుగమం చేస్తూ సీడ్ యాక్సిస్ రోడ్డు ఈరోజు అందుబాటులోకి వచ్చింది. సీఎం చంద్రబాబు జాతికి అంకితం చేశారు. అందుకే ఇప్పుడు అమరావతి జాతీయస్థాయిలో కూడా హాట్ టాపిక్ అవుతోంది. మరోవైపు అంతర్జాతీయ మీడియాలో కూడా ఇప్పుడు

- మిగతా 2వ పేజీలో



# వేలం వెర్రిగా భూముల అమ్మకం

ప్రభుత్వ భూముల జాడలేకుండా మాయం

రాయదుర్గం భూ వేలాన్ని వెంటనే ఆపాలి

సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

'సర్'ప్రైజ్.. కోటి పది లక్షల ఓట్లు

# గల్లంతు!

## తెలుగు రాష్ట్రాల్లో సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియ సంచలనం

### క్షేత్రస్థాయిలో జరిగింది ఇదే..



తెలుగు రాష్ట్రాల్లో సమగ్ర ఓటర్ల సవరణ ప్రక్రియ సంచలనాత్మక గణాంకాలను ఆవిష్కరించింది. కేంద్ర ఎన్నికల సంఘం రెండు తెలుగు రాష్ట్రాల్లో సర్ ప్రక్రియ నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏపీతోపాటు తెలంగాణలో కలిపి ఏకంగా కోటి పది లక్షల కంటే ఎక్కువ మంది ఓటర్లు కనిపించడం లేదు.

క్రైమ్ మిర్రర్, జనరల్ డెస్క్:ఏపీలో 44.89 లక్షలు, తెలంగాణలో దాదాపు 73.47 లక్షలు ఓటర్లు ముసాయిదా నమోదు జాబితాలో.. అన్ కలెక్టబుల్ క్యాటగిరిలోకి వెళ్లిపోయారు. అంటే ఫారం లు సమర్పించిన కారణంగా వీరందరి పేర్లు ప్రాథమికంగా రద్దయ్యే దిశగా వెళ్లాయి. అసలు ఈ సంఖ్యలో ప్రజలు

- మిగతా 2,వ పేజీలో

# తగ్గేదేలే అంటున్న పోచారం!

కెసిఆర్ విషయంలో అన్న మాటలకు కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటన

ఎమోషనల్ బ్లాక్ మెయిల్ అంటున్న ప్రత్యర్థులు

గులాబీ పార్టీలో రీ ఎంట్రీకి కార్పెట్ అంటూ అనుమానాలు



క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వెనక్కి తగ్గడం లేదు. కెసిఆర్ విషయంలో తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు ఆయన పునరుద్ఘాటించారు. అన్నం పెట్టిన వాడిని మరిచిపోతామా? అలా మరిచిపోతే పుట్టగతులు ఉండవని కెసిఆర్ ను ఉద్దేశించి మరోసారి

- మిగతా 2,వ పేజీలో



2లో

# అమరావతిలో చారిత్రక మైలురాయి!

సీడ్ యాక్సిస్ రోడ్డు ప్రారంభం

సీఎం చంద్రబాబు చేతుల మీదుగా జాతికి అంకితం

స్టీల్ బ్రిడ్జిలు సైతం

అమరావతి రైతుల కళ్ళల్లో తొణికిసలాడిన ఆనందం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

అమరావతి రాజధాని నిర్మాణంలో కీలక ఘట్టం ఆవిష్కృతం అయింది. పునర్నిర్మాణ ప్రక్రియలు మరో అత్యంత కీలకమైన శ్రీకారం జరిగింది. అమరావతి రాజధానికి ఇతర ప్రాంతాలతో కలుపుతూ రూ. 1519 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన ప్రధాన రవాణా జీవనాడి సీడ్ యాక్సిస్ రోడ్డు తో పాటు పటిష్టమైన స్టీల్ బ్రిడ్జిలను సీఎం చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు.


# ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు..

రాష్ట్రం ప్రమాదంలో పడుతుందని వ్యాఖ్య

ఉచిత పథకాలతో రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందన్న హైకోర్టు

ప్రజలు వర్క్ కల్చర్ మర్చిపోతున్నారని ఆందోళన

ఐఫోన్ పట్టుకున్న వాళ్లు కూడా ఉచితాల కోసం ఎదురు చూస్తున్నారని మండిపాటు



రాష్ట్రంలో ఉచిత పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేసింది. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ

2లో

ఉత్తరాంధ్రలో తగ్గిన

# వైసిపి గ్రాఫ్!

శ్రీకాకుళం జిల్లాలో వరుస పరిణామాలతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంతో మారిన పరిస్థితి

సైలెంట్ మోడ్ లోకి సీనియర్ నేతలు ..అయోమయంలో పార్టీ శ్రేణులు

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:**

ఏపీ రాజకీయాల్లో ఉత్తరాంధ్రాది ప్రత్యేక స్థానం. ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా ఈ ప్రాంతం కీలకం. 34 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న



3లో

హీరోలు రానా, వెంకటేశ్ లకు

# ఎదురుదెబ్బ..

## కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

ఫిలింనగర్‌లోని ఆస్తి వివాదానికి సంబంధించి కేసు

సివిల్ వివాదంతో పాటు క్రిమినల్ కేసు కూడా కొనసాగవచ్చన్న హైకోర్టు

కింది కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశం



ప్రముఖ సినీ నటులు వెంకటేశ్, రానా, దగ్గుబాటి అభిరామ్, నిర్మాత డి. సురేశ్ బాబులకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది.

# తగ్గేదేలే అంటున్న పోచారం!



వ్యాఖ్యానించారు పోచారం. నేను ఉన్న విషయాన్ని మొన్న చెప్పాను.. నా ప్రజలే నాకు ముఖ్యం.. వారి కోసమే నా జీవితం అని మరోసారి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తాను తప్ప నా స్వార్థం కోసం ఏదీ చేయను.. ఏదైనా పోరాటం చేసే సాధించుకుంటా కానీ తలవంచే రాజకీయ నాయకుడిని కాదు అని తేల్చి చెప్పారు. అయితే పోచారం నోట తాను కాంగ్రెస్ పార్టీలో చేరాను అనే మాట రావడం లేదు. కేవలం సీఎంను కలిశాననే మాట వస్తోంది. దీంతో ఆయన యూటర్న్ తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది.

**నియోజకవర్గ అభివృద్ధి కోసమే.**

కొద్ది రోజుల కిందట గులాబీ పార్టీని ఫిరాయించారు పోచారం శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో భౌతికంగా చేరలేదు కానీ.. గులాబీ పార్టీకి మాత్రం గుడ్ బై చెప్పినట్టు కనిపించారు. అయితే బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎంను కలిశానని.. కానీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతోందని.. నిధులు రావడంలేదని.. బిల్లులు చెల్లింపులు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలోనే బాన్సువాడ నియోజకవర్గ అన్ని విధాల అభివృద్ధి చెందిందని తేల్చి చెప్పారు. దీంతో ఒక్కసారిగా కలవరం ప్రారంభం అయింది. తిరిగి గులాబీ పార్టీలో చేరేందుకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం నడిచింది. అయితే రెండు రోజుల కిందట చేసిన వ్యాఖ్యలకే తాను కట్టుబడి ఉన్నానని మరోసారి పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పడంతో.. ఆయన స్ట్రాంగ్ నిర్ణయానికి వచ్చినట్లు అర్థం అవుతోంది.

**పూర్తి డిఫెన్స్ లో..**

పోచారం శ్రీనివాస్ రెడ్డి డిఫెన్స్ లో పడినట్లు కనిపిస్తోంది. గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి సీఎం రేవంత్ ను కలిసేటప్పుడు ఆయన పార్టీ ఫిరాయింపు పై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల కొరత.. పెండింగ్ బిల్లుల వల్ల పనులు నిలిచిపోవడంపై అసంతృప్తి వెళ్ళగకుతున్నారు. తన ఆత్మ గౌరవాన్ని, నియోజకవర్గ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధమని పోచారం తేల్చి చెప్పారు. ఇందులో దాచడానికి ఏమీ లేదని కూడా ఆయన చెప్పుకొచ్చారు. ప్రస్తుతం పోచారం తీరు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రాజకీయాల్లోనూ.. అధికార కాంగ్రెస్ వర్గాల్లోనూ తీవ్ర చర్చకు దారి తీస్తోంది. పోచారం తిరిగి భారత రాష్ట్ర సమితిలోకి చేరేందుకు కార్పెట్ రెడీ చేసుకుంటున్నారని కొంతమంది.. కాంగ్రెస్పై ఒత్తిడి తెచ్చి బిల్లులు విడుదల చేయించుకోవడానికి ఇలా ఎమోషనల్ బ్లాక్ మెయిల్ కు దిగుతున్నారని మరికొందరు అనుమానిస్తున్నారు.

**తీవ్ర నిర్ణయం దిశగా..**

పోచారం శ్రీనివాస్ రెడ్డి వ్యవహార శైలి పై ఆసక్తికర చర్చ నడుస్తోంది. మూడుసార్లు ఆయన కేసీఆర్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. గౌరవప్రదమైన పదవులు దక్కించుకున్నారు. చివరిసారిగా రాజ్యాంగబద్ధ పదవి స్పీకర్ గా కూడా వ్యవహరించారు. అటువంటిది సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు.. కాంగ్రెస్ కండువా కప్పుకున్నప్పుడు ఇవన్నీ గుర్తుకు రాలేదా అన్నవారు ఉన్నారు. ముమ్ముందు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో చూడాలి.

# కడపలో టిడిపికి షాక్!

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరికకు రంగం సిద్ధం అయిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత కొద్ది రోజులుగా దీనిపైనే ప్రచారం నడుస్తోంది. కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, ఆమె భర్త, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెబుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. త్వరలో వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని కూడా టాక్ నడుస్తోంది.

**గత కొంతకాలంగా అసంతృప్తి..**

గత కొంతకాలంగా రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలుగుదేశం పార్టీ యాక్టివిటీస్ ను తగ్గించారు. మొన్నటి ఎన్నికల్లో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ గెలుపు వెనుక ఈ దంపతుల పాత్ర ఉంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కడపలో మహానాడు నిర్వహించి రికార్డు సృష్టించారు. అయితే మహానాడులో హైలెట్ అయ్యారు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి. తీవ్ర భావోద్వేగానికి గురై కన్నీటి పర్యంతమయ్యారు కూడా. ఆయనను ఓదార్చే క్రమంలో చంద్రబాబు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. రాజకీయ భవిష్యత్తు కల్పిస్తామన్నదే ఆ హామీ సారాంశం. అయితే మొన్న రాజ్యసభ పదవి పై ఆశలు పెట్టుకున్నారు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి. కానీ వివిధ సమీకరణలో భాగంగా ఆ ఛాన్స్ దక్కలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్టీ దూతలు వెళ్లి ఆయనతో చర్చలు జరిపారు. అయితే మునుపటిలా రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనక పోవడంతో రకరకాల ప్రచారం మొదలైంది.

**కొట్టిపారేస్తున్న కూటమి వర్గాలు..**

తెలుగుదేశం పార్టీలో ఆది నుంచి ఉన్నారు రెడ్డప్ప గారి ఫ్యామిలీ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హవా నడుస్తున్న సమయంలో కూడా కడప జిల్లా కేంద్రంలో జండా పట్టారు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి. పార్టీ జిల్లా అధ్యక్ష పదవి అంటేనే సీనియర్లు విముఖత చూపుతున్న తరుణంలో నేనున్నాను అంటూ ముందుకు వచ్చారు. బెదిరింపులకు వెనక్కి తగ్గలేదు. కేసులకు వెన్ను చూపలేదు. పైగా దూకుడు ప్రదర్శించి జిల్లాలో కూటమి ఏడు స్థానాలు గెలుపొందడంలో ఆయన కృషి ఉంది. పార్టీని నిలబెట్టారు అని చంద్రబాబు సైతం గుర్తించారు. అయితే రెడ్డప్ప గారి మాధవి రెడ్డికి మంత్రి పదవి ఆశించారు దక్కలేదు. రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి రాజ్యసభ పదవి ఆశించారు అది దక్కలేదు. దీంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆ దంపతులను వైసీపీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే పార్టీతో పాటు పార్టీ అధినేత పై ఎంతో విధేయతతో ఉంటారు రెడ్డప్ప గారి కుటుంబ సభ్యులు. అందుకే ఆ దంపతులు పార్టీకి గుడ్ బై చెప్పే ఛాన్స్ లేదని.. పైగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం లేదని కొట్టిపారేస్తున్నాయి టిడిపి కూటమి వర్గాలు. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# హీరోలు రానా, వెంకటేశ్ లకు ఎదురుదెబ్బ..

తమపై నమోదైన చోరీ, అతిక్రమణ కేసులను కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం తిరస్కరించింది. ఆస్తికి సంబంధించిన సివిల్ వివాదం పెండింగ్‌లో ఉన్నంత మాత్రాన, క్రిమినల్ కేసు విచారణను నిలిపివేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని ఫిలింనగర్‌లో గల డెక్కన్ కిచెన్ రెస్టారెంట్ ఆస్తికి సంబంధించి వ్యాపారవేత్త కోరె నందు కుమార్ ఈ కేసు దాఖలు చేశారు. తాను లీజుకు తీసుకున్న స్థలంలోని నిర్మాణాలను నిందితులు అక్రమంగా కూల్చివేశారని, చట్టవిరుద్ధంగా ప్రాంగణంలోకి ప్రవేశించి విలువైన వస్తువులను అపహరించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను, తన కుటుంబాన్ని బెదిరించడమే కాకుండా, కోర్టు స్టే ఉత్తర్వులు అమలులో ఉన్నప్పటికీ నిందితులు వాటిని బేఖాతరు చేశారని ఆరోపించారు. ఈ వివాదం పూర్తిగా సివిల్ వ్యవహారమని, దీనిపై క్రిమినల్ విచారణ జరపడం సరికాదని దగ్గుబాటి కుటుంబ సభ్యులు, వారి అకౌంటెంట్ గడ్డం విశ్వనాథం హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ వాదనతో జస్టిస్ ఎన్. తుకారాంజీ ధర్మాసనం ఏకీభవించలేదు. ఒకే వివాదంలో సివిల్, క్రిమినల్ అంశాలు మిళితమై ఉండవచ్చని, నేరపూరిత చర్యలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నప్పుడు విచారణను అడ్డుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. ఫిర్యాదు, వాంగ్మూలాలు, ఫోటోలు, వీడియో సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కింది కోర్టు మెజిస్టేట్ ఈ కేసును విచారణకు స్వీకరించారని హైకోర్టు అభిప్రాయపడింది. లోతైన విచారణ ద్వారానే వాస్తవాలను తేల్చాల్సి ఉంటుందని, ప్రాథమిక దశలో సెక్షన్ 482 కింద కేసును కొట్టివేయలేమని వెల్లడించింది. ఈ తీర్పుతో నాంపల్లిలోని 17వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు విచారణ యధావిధిగా కొనసాగనుంది.

# ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు..

చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం... చట్టబద్ధమైన ప్రక్రియ, అసెంబ్లీ తీర్మానం లేకుండా కేవలం జీవోల ఆధారంగానే ప్రజాధనాన్ని వెచ్చించే పథకాలను ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నాలుగు వారాలు గడిచినా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈ పథకాల అమలుపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు మధ్యంతర 'స్టే' విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర బడ్జెట్ అంచనాలు, రాబడిని విశ్లేషిస్తూ ఆదాయంలో మెజారిటీ భాగం జీతాలు, అప్పులు, సంక్షేమ పథకాలకే సరిపోతే అభివృద్ధికి కేవలం కొన్ని వేల కోట్లు మాత్రమే మిగులుతున్నాయని న్యాయస్థానం గుర్తుచేసింది. అర్హులైన పేదలకు సహాయం చేయడం సమంజసమే అయినా, శ్రీమంతులకు కూడా ఉచితాలు అందజేస్తుండటం ఆర్థిక వ్యవస్థను డేంజర్ జోన్‌లోకి నెడుతోందని వ్యాఖ్యానించింది. పల్సర్ బైక్, ఐఫోన్ పట్టుకుని ఉచిత బియ్యం తీసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయని.. ఫలితంగా ఇక్కడి ప్రజలు పని కల్చర్ మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేసింది.



## 'సర్'ప్రైజ్.. కోటి పది లక్షల ఓట్లు గల్లంతు!

ఎక్కడికి వెళ్లిపోయారు? క్షేత్రస్థాయిలో ఏం జరిగింది? అనే దానిపై బలమైన చర్చ నడుస్తోంది.

**అనేక కారణాలు..**

ఏకంగా తెలుగు రాష్ట్రాల్లో కోటి పదిలక్షల మందికి పైగా ఓటర్లు వివరాలు సమర్పించలేదంటే ఒక సంచలనమే. అయితే దీనికి ప్రధాన కారణం వలసలు.. ఉద్యోగ ఉపాధి రీత్యా నివాసాలు మార్చడమే. తెలంగాణలో అయితే 73.47 లక్షల అన్ కలెక్టబుల్ ఓట్లలో.. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ మెట్రోపాలిటన్ పరిధిలోనే దాదాపు 41.5 లక్షలకు పైగా ఫారమ్ లు అందలేదు. గ్రేటర్ నగరాల్లో ఐటి ఉద్యోగులు, అద్దె ఇళ్లలో నివసించేవారు తరచూ ఇల్లు మారడం... డోర్ టు డోర్ ఎన్యుమరేషన్ సర్వే సమయంలో తాళం వేసిన ఇళ్లు, గేటెడ్ కమ్యూనిటీలో బిఎల్వోలకు ప్రవేశం లభించకపోవడం ప్రధాన కారణంగా తెలుస్తోంది.

**డబుల్ ఓట్లకు చెక్..**

దశాబ్దాలుగా వ్యవస్థల్లో పేరుకుపోయిన డబుల్ ఓటర్లు, మరణించిన వారి వివరాలు ఏపీలో రికార్డు స్థాయిలో 44.89 లక్షలు ఉన్నాయి. 15.2 లక్షల మంది మరణించిన వారు ఉండగా.. 7.37 లక్షల మందికి పైగా ఒకటికంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓట్లు ఉన్నట్లు తేలింది. తెలంగాణలోనూ దాదాపు 9.22 లక్షల మరణాలు, 6.70 లక్షల డూప్లికేట్ ఓటర్లు నమోదు కాకుండా నిలిచిపోయారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయాక హైదరాబాద్ తో పాటు సొంత గ్రామాల్లోనూ ఓట్లు ఉంచుకున్న లక్షలాదిమంది ప్రజలు.. ఏదో ఒకచోట మాత్రమే ఓటును రీ వెరిఫై చేసుకోవడంతో... పొరుగు రాష్ట్రాల్లో ఓట్లు వాటంతట అవే రద్దయ్యాయి. అయితే కేవలం నగరాల్లోనే మాత్రమే కాదు గ్రామీణ ప్రాంతాల్లో సైతం 10 నుంచి 25% ఓట్లు తగ్గాయి. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన కార్మికుల వివరాలు అందుబాటులోకి లేకపోవడం.. స్వగ్రామాల్లో ఫారం లు సమర్పించకపోవడం కారణం.

# అమరావతికి గ్లోబల్ ప్రచారం!



అమరావతిపై ప్రత్యేక కథనాలు వస్తున్నాయి. ప్రసిద్ధ న్యూయార్క్ టైమ్స్ ఆంధ్ర ప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణం, దాని వెనుక ఉన్న దూర దృష్టిపై ప్రత్యేక శీర్షికతో ఒక కథనాన్ని ప్రచురించింది. కృష్ణానది తీరాన రూపుదిద్దుకుంటున్న గ్లోబల్ క్యాపిటల్ అనే కోణంలో సాగిన ఈ కథనంలో... సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతిని ఒక మోడల్ గ్రీన్, స్మార్ట్ ప్రజా రాజధానిగా ఎలా తీర్చిదిద్దుతున్నారో ప్రపంచానికి వివరించారు. 2014 విభజన అనంతరం ఆధునిక నగరంగా శూన్యం నుంచి నిర్మితమవుతున్న తీరును అంతర్జాతీయ సమాజం ఆసక్తిగా గమనిస్తున్నట్లు కూడా పేర్కొంది.

**ల్యాండ్ పూలింగ్ ప్రస్తావన..**

అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రత్యేకమైన ల్యాండ్ పూలింగ్ విధానాన్ని ఈ కథనంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్ర భవిష్యత్, రాజధాని నిర్మాణం కోసం కృష్ణా - గుంటూరు జిల్లాల పరిధిలోని వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాలకు పైగా భూములను అందించడం ప్రపంచ నగరాభివృద్ధి చరిత్రలోనే ఒక వినూత్న ఘట్టంగా పేర్కొంది ఈ కథనం. సింగపూర్ సంస్థల మాస్టర్ ప్లాన్, లండన్ కు చెందిన నార్మన్ పాస్టర్, ఐకానిక్ డిజైన్లతో రూపుదిద్దుకుంటున్న శాసనసభ, సచివాలయం వంటి భవనాలు అమరావతిని ప్రపంచ స్థాయి సాంకేతిక, హరిత నగరాల జాబితాలో నిలబెడతాయని ఈ కథనం పేర్కొంది.

**ప్రపంచ ఆర్థిక సంస్థల సహకారం..**

అమరావతి రాజధాని పునర్నిర్మాణానికి ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి సాయం కూడా వచ్చిన విషయాన్ని ఈ కథనంలో ప్రస్తావించారు. ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని గుర్తు చేశారు. రాజకీయ ఆటుపోట్లను తట్టుకొని.. మళ్లీ పట్టాలెక్కిన అమరావతి ప్రాజెక్ట్.. కేవలం ఏపీకి మాత్రమే కాకుండా వేగంగా పట్టణీకరణ వైపు వెళుతున్న అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఒక అంతర్జాతీయ మోడల్ గా నిలుస్తుందని న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో సమగ్రంగా వివరించే ప్రయత్నం చేసింది. సరిగ్గా సీడ్ యాక్సిస్ రోడ్డు ప్రారంభోత్సవం నాడు ఈ కథనం రావడం విశేషం.

# అమరావతిలో చారిత్రక మైలురాయి!

ఉండవల్లి వద్ద ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం.. ఆయన స్వయంగా కాలినడకన స్టీల్ బ్రిడ్జిలను పరిశీలించారు.

**తీవ్ర భావోద్వేగం..**

సీఎం చంద్రబాబు భావోద్వేగానికి లోనయ్యారు. ప్రారంభోత్సవ అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి నగరం నిర్మాణమే మొట్టమొదటి విజయంగా అభివర్ణించారు. విభజన తర్వాత నష్టపోయిన ఆంధ్ర రాష్ట్రానికి 25 పార్లమెంట్ స్థానాల మధ్యలో ఉన్న గుంటూరు జిల్లాలో రాజధాని నిర్మించాలని సంకల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. నాటి మా పిలుపును, విజన్ ను నమ్మి రాజధాని కోసం భూములు త్యాగం చేసిన అమరావతి రైతులందరికీ పాదాభివందనం చేస్తున్నాను అంటూ చెప్పుకొచ్చారు. నాడు అమరావతిని కొందరు గ్రాఫిక్స్ అంటూ ఎగతాళి చేశారని.. కానీ ఈరోజు ఆ గ్రాఫిక్స్ కళ్ళ ముందు నిజమవుతుంటే.. ఎగతాళి చేసిన వాళ్లంతా సిగ్గుతో తలదించుకుంటున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు సీఎం చంద్రబాబు.

**గత పాలకుల ద్రోహం..**

గత పాలకులు అమరావతికి చేసిన ద్రోహాన్ని గుర్తు




చేశారు చంద్రబాబు. అమరావతి బృహత్ ప్రణాళికకు సహకరించిన సింగపూర్ సంస్థల వేధింపులను చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా నాడు రాజధాని కి 40 వేల ఎకరాల భూమి కావాలని చెప్పిన జగన్.. ఆ తర్వాత మూడు రాజధానులు అంటూ మాట మార్చిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. 2019- 24 మధ్య అమరావతిని కాపాడుకోవడానికి రైతులు చేసిన చారిత్రాత్మక పోరాటం ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. లండన్ కు చెందిన నార్మన్ పాస్టర్స్ డిజైన్లతో రూపుదిద్దుకుంటున్న అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిలబెట్టడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. తిరుమల తర్వాత అంతటి విశిష్టమైన శ్రీవారి ఆలయంతో పాటు అన్ని రకాల హంగులు సమకూర్చుతున్నట్లు చెప్పారు. అమరావతి తో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యంగా చెప్పుకొచ్చారు.

**సరికొత్త సందడి..**

మరోవైపు సీడ్ యాక్సిస్ రోడ్డు ప్రారంభంతో సరికొత్త సందడి మొదలైంది. రాయపూడి, వెంకటపాలెం, పెనుమాక మీదుగా ఉండవల్లి వరకు నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ రహదారి ఆవిష్కరణతో అమరావతికి అత్యంత ప్రతిష్టాత్మకమైన కనెక్టివిటీ సిద్ధమైంది. మూడో దశలో ఈ మార్గాన్ని మణిపాల్ ఆసుపత్రి వద్ద జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా పక్కా ప్రణాళికలు రూపొందించారు. మరోవైపు స్టీల్ బ్రిడ్జిల్లా అందుబాటుతో రాజధాని నగరానికి రాకపోకలు మరింత సులభతరం అయ్యాయి. ప్రారంభోత్సవం జరగడంతో సీడ్ యాక్సిస్ మార్గంలో పూర్తిస్థాయిలో వాహన రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయి. అమరావతి రైతుల కళ్ళల్లో ఆనందం కనిపించింది.




# కాంగ్రెస్‌తో సిపిఐ కటీఫ్!

కార్పొరేషన్ ను సిపిఐ గెలుచుకుంది. ఆ పార్టీకి చెందిన నేత మేయర్ గా ఎన్నికయ్యారు. అయితే అప్పట్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పావులు కదిపారు. తమ పార్టీ నేతను మేయర్ గా ఎన్నుకునేందుకు చూశారు. కానీ అది వర్క్ అవుట్ కాలేదు.

**అనవసర జోక్యం..**

అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మిత్ర ధర్మం పాటించడం లేదని సిపిఐ ఆగ్రహంగా ఉంది. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గంలో పాటు చాలా ప్రాంతాల్లో సిపిఐ ను తక్కువగా అంచనా వేస్తోంది కాంగ్రెస్ పార్టీ. ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం దక్కడం లేదు. నామినేటెడ్ పోస్టుల్లో ఆ పార్టీకి ఛాన్స్ ఇవ్వలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సిపిఐ శ్రేణులకు ప్రాధాన్యం లభించలేదు. పైగా కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ ఎమ్మెల్యే ఉండగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధిపత్యం ప్రదర్శించేందుకు చూస్తున్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో సిపిఐ గులాబీ పార్టీ వైపు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**బిజెపి అధికారంలోకి రాకుండా..**

వాస్తవానికి గత ఎన్నికల్లో కేసీఆర్ పిలిచి ఉంటే సిపిఐ పొత్తు పెట్టుకునేది. పైగా అప్పట్లో వామపక్షాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు కేసీఆర్. మరోవైపు ఎలాగైనా అధికారంలోకి వచ్చేందుకు భారతీయ జనతా పార్టీ ప్రయత్నం చేసింది. అందుకే బిజెపికి అవకాశం ఇవ్వకూడదు అని వామపక్షాలు భావించాయి. అందులో భాగంగా సిపిఐ కాంగ్రెస్తో జత కలిసింది. కానీ ఆశించిన స్థాయిలో కాంగ్రెస్ సిపిఐ కు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అందుకే ఆ పార్టీతో కటీఫ్ చెప్పేందుకు సిపిఐ ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ప్రాదేశిక ఎన్నికల్లో కచ్చితంగా సిపిఐ ఏదో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## వేలం వెర్రిగా భూముల అమ్మకం

హైదరాబాద్: రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ భూముల అమ్మకాలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భూముల అమ్మకాలపై ప్రశ్నలు సంధిస్తూ సీఎంకు హరీశ్ లేఖ రాశారు. 'ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపిస్తే అక్కడ అమ్మకాలేనా? నాడు ప్రభుత్వ భూములు పెద్దలు ఇచ్చిన జాతి సంపద అని ఉపన్యాసాలు దంచిన నువ్వు.. నేడు ఎక్కడ భూములు కనిపిస్తే అక్కడ వేలం వేస్తూ, ప్రజల ఆస్తులను అమ్మకానికి పెడుతున్నావు' అంటూ ఫైర్ అయ్యారు. కంచ గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ నేడు రాయదుర్గ్ ఇలా ఎక్కడిక్కడ భూములు అమ్మే కుట్రలు చేస్తుండటం సిగ్గుచేటని మాజీ మంత్రి మండిపడ్డారు. రాయదుర్గ్ పన్మక్త గ్రామంలోని సర్వే నం.83/1లో 10.63 ఎకరాల హెరిటేజ్ భూమిని ఆగస్టు 17, 21 తేదీల్లో వేలం వేయడానికి సిద్ధం కావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 2020లో ఇదే భూములపై రక్షణ కోరుతూ రేవంత్ కోర్టు మెట్లు ఎక్కారని గుర్తుచేశారు. ప్రతిపక్షంలో ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాటనా అని ప్రశ్నించారు. హెరిటేజ్ భూములను కాపాడాల్సిన ప్రభుత్వం.. వాటినే వేలం వేసి అమ్మేందుకు ఎందుకు తొందరపడుతోందని నిలదీశారు. ఇదే సర్వే నంబర్‌లో గతంలో 6.2 ఎకరాలు సుమారు ఎకరాకు 237 కోట్ల చొప్పున వేలం వేస్తే, ఎస్‌బీఐ కోర్టుకు ఎక్కిందని... ప్రస్తుతం ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని వెల్లడించారు. అయినా, అదే సర్వే నంబర్‌లో

మరో 10.63 ఎకరాలను వేలం వేయడం వెనుక ఆంతర్యం ఏమిటని.. న్యాయ వ్యవస్థ అంటే గౌరవం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమిపై అనేక వివాదాలు ఉన్నాయని.. భూమి ఎవరిదో తేల్చకుండా వేలం వేయడం ఎందుకన్నారు. భూమి ఎవరిదో తేల్చలేని ప్రభుత్వం.. భూమిని అమ్మడానికి మాత్రం ఎందుకు తొందరపడుతోందని అడిగారు. రూ.2,000 కోట్ల విలువైన హెరిటేజ్ భూములను అమ్మే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారంటూ మండిపడ్డారు. నాడు పీసీసీ అధ్యక్షుడిగా ప్రభుత్వ భూములను తెలంగాణ జాతి సంపదగా అభివర్ణించిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని..' ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము' అన్న హామీ ఏమైందని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ భూములను అమ్మబోమని చెప్పిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలకు విలువ లేదా అని అన్నారు. భూముల వేలంపై రేవంత్ రెడ్డి వైఖరి చూస్తుంటే ఊసరవెల్లి కూడా సిగ్గుపడే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సుప్రీంకోర్టు కూడా ఆస్తిని పరిరక్షించడం, కొత్తగా ఆస్తి సృష్టించకుండా చూడాల్సిన అవసరాన్ని స్పష్టం చేసిందని హరీశ్ గుర్తుచేశారు. అలాంటి పరిస్థితుల్లో వివాదాస్పద భూమిని వేలం వేసి కొత్త హక్కులు సృష్టించడం ఏ విధమైన పరిపాలనా బాధ్యత అని ప్రశ్నించారు. ఆగస్టు 17, 21 తేదీల్లో జరగనున్న వేలాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నం.83కు సంబంధించిన హెరిటేజ్, రెవెన్యూ, సర్వే, వక్ఫ్ రికార్డులన్నింటినీ బయటకు తీసి సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిగ్గు తేల్చాలన్నారు.

## అగ్రి సెట్ దరఖాస్తు దాఖలు గడువు ఆగస్టు 31 వరకూ పొడిగింపు

**అగ్రి వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ -2026 కు దరఖాస్తులు దాఖలు చేసుకునే గడువు పొడిగించినట్లు ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఆసక్తి, అర్హతలు కల అభ్యర్థులు ఆగస్టు 31 వ తేదీ వరకూ ఆన్ లైన్ లో దరఖాస్తు లు దాఖలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. వ్యవసాయ డిప్లమా, వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులు పూర్తి చేసుకుని బీ ఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్, బీ టెక్ (అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ ) కోర్సులలో ప్రవేశం పొందాలని కోరుకునే వారు ఈ అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్ -2026 రాయాల్సి ఉంటుందని ఆయన వివరించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ https://pjtau.edu.in లో చూడవలసింది గా అల్దాస్ జానయ్య సూచించారు.

## ఉత్తరాంధ్రలో తగ్గిన వైసిపి గ్రాఫ్!

ఉత్తరాంధ్రలో పట్టు కోసం ప్రతి పార్టీ ప్రయత్నిస్తుంది. అయితే ఇటీవల జరిగిన పరిణామాలతో ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పడిపోయినట్లు తెలుస్తోంది. అదే సమయంలో కూటమి గణనీయంగా తన బలాన్ని పెంచుకున్నట్లు స్పష్టమవుతోంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర తాజా పరిస్థితులతో సీనియర్లుగా ఉన్న బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణ దాసు, తమ్మినేని సీతారాం సైలెంట్ మోడ్ లోకి వెళ్లి పోయినట్లు ప్రచారం సాగుతోంది.

**నేతల వ్యవహార శైలితో..**

శ్రీకాకుళం జిల్లాలో మాజీమంత్రి డాక్టర్ అప్పలరాజు అరెస్ట్ పర్వంలో అనేక ట్విస్టులు కొనసాగాయి. ఓ సాధారణ రోడ్డు ప్రమాదంలో ఓ మనిషి చావుకు కారణమయ్యారు కుమారుడు. గౌరవంగా తన కుమారుడ్ని పోలీసులకు అప్పగించి ఉంటే బాగుండేది. కానీ కేసును తారుమారు చేసే క్రమంలో అడ్డంగా బుక్కయ్యారు అప్పలరాజు. ఆయనను సమర్థిస్తూ జగన్మోహన్ రెడ్డి పరామర్శించేందుకు శ్రీకాకుళం వచ్చారు. జైలు వద్ద మీడియాతో మాట్లాడుతూ మరింత పలుచనా అయ్యారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఓ మహిళా ఎస్సై పట్ల అనుచితంగా ప్రవర్తించిన తీరు వివాదాస్పదంగా మారింది. దీంతో ఆ ఇంచార్జ్‌తోపాటు వైసీపీ నేతలపై కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో జరిగిన పరిణామాలు శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ పార్టీ గ్రాఫ్ ను అమాంతం పడేసాయి. మరోవైపు ఓ వివాదంలో చిక్కుకున్నారు మాజీ మంత్రి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం. కుటుంబంతో సహా పరారైనట్లు వార్తలు వచ్చాయి. ముందస్తు బెయిల్ లభించడంతో అరెస్టుల బాధ నుంచి తప్పించుకున్నారు. ఈ



మొత్తం పరిణామాలు శ్రీకాకుళం జిల్లాలో పార్టీని పూర్తిగా ఇరకాటంలో పడే సాయి. ధర్మాన సోదరులు వ్యూహాత్మక సైలెన్స్ పాటించాల్సి వచ్చింది.

**కూటమికి పాజిటివ్..**

మరోవైపు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం కావడంతో విజయనగరం జిల్లాలో పూర్తిగా సీన్ మారిపోయింది. సాక్షాత్ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చి ఈ ఎయిర్పోర్టును జాతికి అంకితం చేయడంతో ఆ జిల్లా వాసులు పులకించుకుపోయారు. టిడిపి కూటమి గ్రాఫ్ జిల్లాలో పెరగగా.. వైయస్సార్ కాంగ్రెస్ గ్రాఫ్ అమాంతం పడిపోయింది. మరోవైపు విశాఖ జిల్లాలో సైతం వైసిపి బలం పుంజుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆ పార్టీకి అక్కడ ఏం కలిసి రావడం లేదు. పేరు మోసిన నేతలంతా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోయారు. అధికారం అనుభవించిన నాయకులంతా సైడయ్యారు. దీంతో ద్వితీయ శ్రేణి నాయకత్వంతో ముందుకు సాగుతోంది పార్టీ. ఇలా ఉత్తరాంధ్రలో ఆ పార్టీ గ్రాఫ్ తగ్గుతుండడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది.

## యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట సీఐ సురేష్‌ను మర్యాద పూర్వకంగా ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్**





**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని స్థానిక శాసనసభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సీఐ సురేష్లను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. యూనిటీ ఆఫ్ గ్లాస్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు, మిత్రబృందంతో కలిసి కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, సీఐ సురేష్‌లను కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గ్లాస్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు, వ్యాపారులు, యూనియన్ సభ్యుల సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కార్యక్రమాలను నాయకులు వివరించారు. యూనియన్‌కు ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా సభ్యులకు అవసరమైన సేవలు, సమావేశాలు, సమస్యల పరిష్కారానికి వేదికగా ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. అసోసియేషన్ కార్యాలయ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు యూనియన్ ప్రతిని ధులు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, యూనియన్ సభ్యులు, కార్మికులు, వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, యూనియన్ నాయకులు జిల్లా వెంకటేష్, కిషన్, వినయ్, అర్షద్, రషీద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 ( క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ దుండిగల్ ఇండస్ట్రీ ఏరియాలో ఓ కంపెనీలో సితేందర్ రామ్ అనే కార్మికుడు పనిచేస్తున్నాడు. ఆ కార్మికునికి జనవరి నెల వేతనం 16000/- వేలు రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికుడు సితేందర్ రామ్ కి జరిగిన అన్యాయం వివరించారు. వెంటనే స్పందించిన రవి హుటాహుటిన దుండిగల్ ఇండస్ట్రీ కంపెనీ యజమాన్యంతో మాట్లాడి కార్మికునీకి రావలసిన జనవరి నెల వేతనం కార్మికుడు సితేందర్ రామ్ కు పైసలు రూపంలో వేతనం మొత్తం 16000/- రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు సితేందర్ రామ్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్, కిరణ్ పాల్గొన్నారు.



## పోతిరెడ్డిపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతన విద్యా సంవత్సరం బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు గ్రామంలో సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, ఏఏపిసి చైర్మన్,విద్యార్థుల తల్లిదండ్రుల తో కలిసి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గ్రామ సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని చెప్పడం జరిగింది. ప్రభుత్వ బడిలో ప్రతిభావంతులు గల ఉపాధ్యాయులచే బోధన జరుగునని కాబట్టి ఇక్కడ విద్యార్థులకు సరైన భోధన లభించునని తెలియజేశారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా.....పార్లమెంటు సమావేశాలు మట్టి కరవడానికి అందరూ బాధ్యులే. 19 రోజుల పాటు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరించి ఎన్నుకున్న ప్రజలను అవామానానికి గురి చేశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో వీరిని ఎన్నుకుని పంపితే చట్టసభలను చట్టుబండలు చేస్తున్నారు. సమస్యలను చర్చించకుండా..వ్యక్తిగత ఎజెండాలతో భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతలు ప్రజల సమస్యలు పరిష్కరిస్తా రని, వారి ఆశలను పరిశీలిస్తారని అనుకోవడం బుద్ధితక్కువ తప్ప మరోటి కాదు. చట్టసభల్లో సమస్యలు చర్చించాలి. సమస్యలకు సమాధానాలు రాబట్టాలి. చట్టాలను చేయాలి. కానీ ఇవేవీ జరగకుండా విపక్షాలు అడ్డుకుంటే..అధికార పక్షం చోద్యం చూసింది. దొందూ దొందే అన్నచందంగా సమావేశాలు సాగకుండా 19 రోజుల పాటు నానా రభస సృష్టించారు. చివరి రోజు గురువారం కూడా సభలు సజావుగా సాగక పోవడంతో ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. మొత్తంగా ఈ 19 రోజులు ప్రతిపక్ష సభ్యుల ఆందోళనల మధ్య ఎటువంటి కార్యకలాపాలు జరగకుండానే వాయిదాపడ్డాయి. దీంతో పార్లమెంటు సమావేశాలు మొదలైన జులై 20 నుంచి ఇప్పటిదాకా 19 రోజులు సభా కార్యకలాపాలు తుడిచిపెట్టుకుపోయాయి. అధికార, ప్రతిపక్షాలు పట్టు వీడకపోవడంతో ఆఖరి రోజూ సజావుగా సాగలేదు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు సిద్ధమని బుధవారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సవాల్ విసిరారు. చర్చకు ప్రతిపక్షం అంగీకరిస్తే పార్లమెంటు సమావేశా లను పొడిగించడానికీ సిద్ధమని కేంద్రం తెలిపింది. అయితే ఆయన లెక్చర్ వినడానికి సిద్ధంగా లేమని ప్రతిపక్షం ఆ సవాల్‌ను తోసిపుచ్చింది. బుధవారం ఉదయం 11గంటలకు లోక్‌సభ సమావేశం కాగానే ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి వచ్చి నినాదాలు చేశారు. చర్చను ప్రారంభిద్దామని మంత్రి కిరణ్ రిజిజు ప్రతిపాదించినా ఫలితం లేకుండా

# పార్లమెంట్‌ను అపవిత్రం చేశారు

పోయింది. దీంతో సభ నిరవధికంగా వాయిదా పడింది. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉంటే ప్రతిపక్షం పారిపోవడం తొలిసారిగా చూస్తున్నా' అని పార్లమెంటరీ వ్యవహారా మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. నిజయోకవర్గ సమస్యలను ఎలాగూ ప ట్టించుకోవడం లేదు. అలాగే దేశ సమస్యలపైనా బాధ్యత లేదు. ప్రతిపక్షం బలంగా గళం వినిపిస్తేనే ప్రభుత్వాలు తలవంచుతాయి. ఆందోళన చేయడం కూడా ఓ రకమైన నిరసన అని చెప్పుకుని తప్పించుకోవడం మినహా విపక్షం చేసిందేమీ లేదు. పార్లమెంట్ లోపాలా, బయటా ధర్నాలు చేయడం మినహా సాధించిందేమీ లేదు. దీనికోసం ప్రజలు ఎంపిలను ఎన్నుకోలేదు. విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం చర్చకు సిద్ధమని చెప్పడం.. అమిత్ షా ప్రతిష్ఠ అనే గాలి బుడగ పేలిపోయాక దానిలో గాలిని నింపడానికి చేసిన చివరి ప్రయత్నంగా రాహుల్ అభివర్ణించారు. అసలు తమపై పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరపడానికి ఎవరు ఆదేశించారో తెలుసుకోవాలని యువత కోరుకుంటున్నారని రాహుల్ పట్టుపడుతూ వచ్చారు. అమిత్ షా ఉపన్యాసం వినడానికి సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు. విద్యార్థుల ఆందోళనలు, వాటికి సంబంధించిన అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నానని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్షాలు చర్చను కోరుతూ లోక్‌సభ స్పీకరుకు లేఖ ఇవ్వాలని, వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. మొత్తం చర్చలో తాను పాల్గొంటానని తేల్చి చెప్పారు. చర్చ నుంచి తాను పారిపోతున్నా నన్న ప్రతిపక్షాల ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రతిపక్షాలతో సంప్రదించి విద్యార్థుల ఆందోళనలపై చర్చ చేపట్టాలని కోరారు. కానీ విపక్షం చర్చకు సిద్దంగా లేదని తేలిపోయింది. కేవలం బలప్రదర్శన వేదికగా వర్షాకాల సమావేశాలు నిలిచాయి. విపక్షాలు బంలగా ఉన్నాయని చాటి చెప్పడానికి ప్రయత్నించారు. ప్రధానంగా విదేశీ విరాళాల సవరణ

బిల్లును అడ్డుకోవడం కోసం చేసిన ప్రయత్నం ఫలించింది. ప్రజలు ఇప్పుడు ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ఉభయ సభలు ఈ వర్షాకాల సమావేశాల్లో సజావుగా జరగకూడదన్న విపక్షం ఎజెండా విజయం సాధించింది. పార్లమెంటులో విపక్షాల నినాదాలు, పోడియంలోకి దూసుకుని రావడం, స్పీకర్ ఓంబిర్లా వారించడం నిత్యకృత్యంగా మారాయి. దీంతో సమావేశాలను విపక్ష పార్టీలు కావాలనే స్తంభింపచేసాయి. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అధికార పార్టీ సభ్యులు కూడా ఈ సమావేశాల్లో మకరద్వారం వద్ద ప్రతిపక్షాలను నిలదీస్తూ 'రాహుల్ గాంధీ జవాబ్ దో..' అని నినాదాలు చేశారు. అయితే ఇవేవీ ప్రజలకు ఉపయోగపడే వ్యవహారాలు కావు. అటు అధికార పార్టీ, ఇటు విపక్ష పార్టీలు రెండూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయనడంలో ఎలాంటి సంకోచం అవసరం లేదు. నినాదాలు చేస్తున్న పాలక, ప్రతిపక్ష సభ్యుల తీరును ప్రజలు గమనించారు. ఎవరేంటో తెలుసుకుంటున్నారు. వీరితీరుపైనా జెన్‌జీలు దృష్టి సారించాలి. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న నాయకులను కనిపెట్టాలి. లేకుంటే పార్లమెంట్ సమావేశాలకు అర్థం లేకుండా పోతుంది. ఇలా 19 రోజులు సభలను వృధా చేసినందుకు నేతల జీతభత్యాలను కట్ చేయాలి. వారికి తగిన ఫైన్ వేయాలి. అప్పుడే నేతల్లో జవాబుదారీతనం వస్తుంది.

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ఒకప్పుడు మనిషి ఇంటి తలుపు తట్టేవాడు... ఇప్పుడు ఫోన్ స్క్రీన్‌పై నోటిఫికేషన్ కనిపిస్తోంది. ఒకప్పుడు బంధువుల ఇంటికి వెళ్లి గంటల తరబడి మాట్లాడుకునేవారు... ఇప్పుడు రెండు నిమిషాల ఫోన్ కాల్ కూడా భారంగా మారుతోంది. సాంకేతికత మన జీవితాలను సులభతరం చేస్తున్న కొద్దీ... మనుషుల మధ్య దూరాలు మాత్రం పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఒక్కసారి మన ఫోన్‌ను చూసుకుంటే వందలు, వేల సంఖ్యలో కాంటాక్టులు కనిపిస్తాయి. సోషల్ మీడియాలో వందల మంది స్నేహితులు, వేలాది ఫాలోవర్లు ఉండొచ్చు. కానీ అర్ధరాత్రి ఆపద వచ్చినప్పుడు "భయపడకు... నేనున్నాను" అని భరోసా ఇచ్చే మనిషి ఎంతమంది ఉన్నారన్నదే అసలు ప్రశ్న.

**ఆన్‌లైన్‌లో అందరూ... మనసులు మాత్రం ఆఫ్‌లైన్‌లో**

ప్రతి ఇంట్లో ఫోన్ ఉంది. ఇంటర్నెట్ ఉంది. సోషల్ మీడియా ఉంది. కానీ ఒకరితో ఒకరు కూర్చొని మాట్లాడుకునే సమయం మాత్రం తగ్గిపోతోంది. రోజూ వందల "గుడ్ మార్నింగ్" సందేశాలు వస్తున్నా... మనస్ఫూర్తిగా "ఎలా ఉన్నావు?" అని అడిగే మనిషి మాత్రం అరుదైపోతున్నాడు. కుటుంబ సభ్యులు ఒకే ఇంట్లో ఉంటూ కూడా ఒక్కొక్కరు ఒక్కో స్క్రీన్‌లో



# స్టేటస్‌లు పెరుగుతున్నాయి... సంబంధాలు తగ్గుతున్నాయి

## వేల కాంటాక్టులు ఉన్నా... ఆపదలో "నేనున్నాను" అనే మనిషి ఎంతమంది?

## సోషల్ మీడియా ప్రపంచంలో ఆఫ్‌లైన్ అవుతున్న మానవ సంబంధాలు

మునిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. పక్కనే ఉన్న మనిషితో మాట్లాడటానికి బదులు దూరంగా ఉన్న వ్యక్తితో చాట్ చేయడం సాధారణమైపోయింది.

**బంధాలకు కూడా లెక్కలేనా?**

వాళ్లు మన ఇంటికి రాలేదు... మనం ఎందుకు వెళ్లాలి? వాళ్లు ఫోన్ చేయలేదు... మనం ఎందుకు చేయాలి?

ఇలాంటి లెక్కలతో బంధాలు ఒక్కొక్కటిగా దూరమవుతున్నాయి. చిన్న అపార్థాలు, అహం, మనస్పర్థలు పెద్ద గోడలుగా మారుతున్నాయి. ఒకప్పుడు కుటుంబాన్ని కలిపి ఉంచిన ఆప్యాయత స్థానంలో ఇప్పుడు 'ఎవరు ముందు మాట్లాడాలి?' అనే ప్రశ్న నిలుస్తోంది.

**తరాలు మారాయి... విలువలు మారకూడదు**

మన తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు కోట్ల ఆస్తులు వదిలి వెళ్లకపోయినా... కలిసిమెలిసి జీవించే సంస్కృతిని మాత్రం మనకు అందించారు. తల్లిదండ్రులు పెద్ద ఇళ్లు కట్టుకోవడం మాత్రమే నేర్పలేదు... మనుషులను కలుపుకొని వెళ్లడం నేర్పించారు. కానీ నేటి తరం పిల్లలకు "క్లాస్‌లో ఫస్ట్ రావాలి... బాగా చదవాలి... మంచి ఉద్యోగం సంపాదించాలి... అందరికంటే పైకి ఎదగాలి" అని చెబుతున్నాం.

**అదే సమయంలో...**

**ఎవరినీ చిన్నచూపు చూడొద్దు...**

బంధాలను వదులుకోవద్దు...

కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలబడాలి... క్షమించడం నేర్చుకోవాలి... అనే జీవిత విలువలను ఎంతమంది నేర్పిస్తున్నారన్నది ఆలోచించాల్సిన విషయం.

**డబ్బు ఉంటుంది... కానీ మనుషులు ఉంటారా?**

బ్యాంక్ బ్యాలెన్స్ మన అంత్యక్రియలకు రాదు. హోదా మన కోసం కన్నీరు పెట్టదు. కారు మనకు ఓదార్పు చెప్పదు. చివరికి మనిషి చుట్టూ నిలబడేది మనుషులే.




మన జీవితంలో సంపాదించిన ఆస్తుల కంటే... మనం సంపాదించిన మనుషులే అసలైన సంపద. ఈరోజు అహం కోసం మాట్లాడకుండా దూరంగా ఉంటే... రేపు మాట్లాడాలని అనుకున్నప్పుడు వినే మనిషి లేకపోవచ్చు. ఈరోజు "బిజీ" అంటూ బంధాలను దూరం పెడితే... రేపు మన ఒంటరితనాన్ని పంచుకునే భుజం దొరకకపోవచ్చు. ఒక్క ఫోన్ కాల్... ఒక బంధాన్ని కాపాడవచ్చు, నెలలుగా మాట్లాడని బంధువుకు ఈరోజే ఒక ఫోన్ చేయండి. ఎలా ఉన్నావు? అని అడగండి అంతే... పెద్ద ప్రసంగం అవసరం లేదు. మీరు మొదలుపెట్టిన ఆ ఒక్క మాట ఒక విరిగిపోయిన బంధాన్ని మళ్లీ కలపవచ్చు. సోషల్ మీడియాలో వందల పోస్టులు పెట్టే మనం... ఒక్కసారి మన అమ్మానాన్నలతో గంటసేపు మాట్లాడామా? అన్నాచెల్లెళ్లతో మనస్ఫూర్తిగా నవ్వుకున్నామా? ఎలాంటి పని లేకుండా బంధువుల ఇంటికి వెళ్లామా? అనే ప్రశ్న ప్రతి ఒక్కరూ తమను తాము వేసుకోవాల్సిన సమయం ఇది.

**ఆస్తుల కంటే బంధాలే గొప్ప వారసత్వం**

డబ్బు సంపాదించాలి. విజయం సాధించాలి. మంచి ఇల్లు కట్టుకోవాలి. మంచి జీవితం గడపాలి. కానీ ఆ ప్రయాణంలో మనుషులను కోల్పోవద్దు. పిల్లలకు ఆస్తులు ఇవ్వడం ఎంత ముఖ్యమో... వాటికంటే విలువైన మంచి సంబంధాలను, మానవత్వాన్ని, కుటుంబ విలువలను వారసత్వంగా అందించడం అంతకంటే ముఖ్యం. మన పిల్లలు మనం సంపాదించిన డబ్బును కొంతకాలం గుర్తుంచుకోవచ్చు. కానీ మనం మనుషులను ఎలా ప్రేమించామో... బంధాలను ఎలా కాపాడామో... కష్టాల్లో ఉన్నవారికి ఎలా అండగా నిలిచామో మాత్రం తరతరాలు గుర్తుంచుకుంటాయి.

**మార్పు ఎక్కడి నుంచి రావాలి?**

ప్రపంచం మారాలని ఎదురుచూడాల్సిన అవసరం లేదు. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. ఒక పలకరింపుతో ప్రారంభం కావాలి. ఒక ఫోన్ కాల్‌తో ప్రారంభం కావాలి. ఒక క్షమాపణతో ప్రారంభం కావాలి. అహాన్ని తగ్గిద్దాం...

### క్షమించడం నేర్చుకుందాం... ముందుగా మనమే పలకరిద్దాం...

చెదిరిన బంధాలను మళ్లీ కలుపుకుందాం... ఎందుకంటే మనిషి చనిపోయిన తర్వాత అతని బ్యాంక్ బ్యాలెన్స్ గురించి ఎవరూ మాట్లాడరు. అతను ఎంత మంచి మనిషో... ఎంతమందిని కలుపుకొని జీవించాడో... ఎంతమంది జీవితాల్లో ప్రేమను పంచాడో అదే గుర్తుండిపోతుంది. మనిషి వదిలి వెళ్లాల్సింది ఆస్తులు మాత్రమే కాదు... తన పిల్లలు గర్వంగా చెప్పుకునే బంధాల ప్రపంచం కూడా. మార్పు ప్రపంచంలో రావాలని ఎదురుచూడకండి... మీ ఇంటి నుంచే ప్రారంభించండి. మీ పలకరింపుతోనే ప్రారంభించండి.

# కాక్రోచ్ కు నిధులెలా వస్తున్నాయ్...

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) గురించి రోజువారీగా కొత్త వివరాలు బయటకు వస్తున్నాయి. పార్టీ నాయకత్వం, దాని వ్యూహాలు, వెనుక ఉన్న శక్తులు, అసలు ప్రణాళిక ఏమిటి అన్న అంశాలపై అనేక సందేహాలు ఏర్పడుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ నాయకుల వ్యక్తిగత జీవితాలు, ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఉద్యమాలు నడిపే వారు సమాజానికి జవాబుదారులుగా ఉండాలని ఆశించే సందర్భంలో, వారి స్వంత నేపథ్యాలపై స్పష్టత లేకపోవడం చర్చకు దారితీస్తోంది.

సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే గురించి అనేక ప్రశ్నలు వస్తున్నాయి. ఆయన తండ్రి మహారాష్ట్ర ప్రభుత్వ విభాగంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేస్తూ, నెలకు సుమారు 50 వేల నుంచి 60 వేల రూపాయల వేతనం పొందుతున్నట్లు తెలుస్తోంది. అయినప్పటికీ శంభాజీనగర్‌లో ఉన్న ఆయన భవనం రెండు కోట్ల రూపాయలకు పైగా విలువైనదిగా అంచనా. ఆ ఇంట్లోని సదుపాయాలు, అక్కడ జరిగిన సమావేశాల్లో మద్యం సరఫరా విధానం, పెద్ద ఎత్తున కార్యకర్తల రాకపోకలు వంటి వివరాలు చూస్తే, ఆదాయానికి తగిన జీవనస్థాయి లేదన్న సందేహం ఏర్పడుతోంది.అభిజిత్ అమెరికాలో చదువు, కోర్సు, సహచరులు, విశ్వవిద్యాలయం గురించి స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం లేదు. ప్రశ్నలు వచ్చినప్పుడు "సమయం వచ్చినప్పుడు చెబుతాను" అని



దాటవేస్తున్నారు. జార్ఖండ్ ఉద్యమానికి మద్దతు ఇవ్వలేనని జ్వరం కారణంగా చెప్పిన మరుసటి రోజే మహారాష్ట్రలో సమావేశం నిర్వహించి కోక్ తాగిన వివరాలు కూడా అసమతుల్యతను చూపుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిధుల మూలం ఏమిటి, కుటుంబ ఆదాయంతో ఇంతటి జీవనశైలి ఎలా సాధ్యమవుతుంది అన్న ప్రశ్నలు సహజంగా తలెత్తుతున్నాయి.ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ నాయకురాలు నేహా బోరా 26 రోజుల పాటు నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఆమె వయసు 29, గత 15 ఏళ్లుగా ఇంటికి దూరంగా ఉన్నట్లు తెలిపారు. అంటే కౌమార దశ నుంచే వామపక్ష ఉద్యమాల్లో చురుకుగా ఉన్నట్లు అర్థం. అయితే చదువు, ఫీజులు, నిర్వహణ ఖర్చులు ఎవరు భరిస్తున్నారు, ఎలా జీవిస్తున్నారు అన్న విషయాల్లో స్పష్టత లేదు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత ఆమె చేసిన నృత్యం, 20 నిమిషాలపాటు అనర్గళంగా మాట్లాడిన విధానం చూస్తే, దీర్ఘకాల నిరాహార దీక్ష చేసిన వ్యక్తి శారీరక స్థితికి సరిపోని ఉత్సాహం కనిపించింది. ఇలాంటి వైరుధ్యాలు ప్రజల్లో అనుమానాలను పెంచుతున్నాయి.సౌరభ్ దాస్ ఢిల్లీలో అత్యంత ఖరీదైన ప్రాంతంలో నివసిస్తున్నారు. నెలకు పది లక్షల రూపాయల అద్దె ఉన్న ఇంట్లో ఉంటున్నారు. దీనిని ఆయన తిరస్కరించడం లేదు. ఇల్లు ఆయన పేరిట లేకపోయినా, ముగ్గురు ఉద్యోగులు, కారు సౌకర్యాలతో విలాసవంతంగా జీవిస్తున్నారు. ఉద్యమ కార్యకర్తగా ఇంతటి జీవనస్థాయి ఎలా సాధ్యమవుతుంది అన్నది మరో ముఖ్య ప్రశ్న.సీజేపీ రిజిస్టర్డ్ బాడీ కాదు. ఆర్‌ఎస్‌ఎస్‌ను రిజిస్టర్ చేయాలని కోరే వారు సీజేపీ విషయంలో అదే ప్రమాణాన్ని వర్తింపజేయకపోవడం గమనార్హం. ఉద్యమాలకు, సమావేశాలకు, ప్రయాణాలకు అవసరమైన నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, నాయకులు ఎలా మనుగడ సాగిస్తున్నారు అన్న విషయాల్లో పారదర్శకత లేకపోవడం విమర్శలకు దారితీస్తోంది.ప్రజలను ప్రశ్నించే వారు తమ వ్యక్తిగత, ఆర్థిక విషయాల్లో కూడా స్పష్టంగా ఉండాలి. సైలెన్స్ లేదా దాటవేత ధోరణి అనుమానాలను మరింత పెంచుతుంది. సమాజం ఆశించేది సమాధానాలు, స్పష్టత, జవాబుదారీతనం. ఇవి లేకపోతే ఏ ఉద్యమమైనా విశ్వసనీయతను కోల్పోయే ప్రమాదం ఉంటుంది.

# పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## గౌతమ్ నగర్‌లో 8 గృహాలకు నేరుగా మంచినీటి సరఫరా

## సమస్యల పరిష్కారంలో చొరవ చూపిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, ఆగస్టు 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్‌లో స్థానికుల మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. గతంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థకు సంబంధించిన సమస్యను స్థానిక గృహ యజమానులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయించి మురుగునీటి పారుదల పనులను పూర్తి చేయించారు. మురుగునీటి పనులు జరుగుతున్న సమయంలో అదే వీధిలోని సుమారు 8 గృహాలకు నేరుగా మంచినీటి పైప్‌లైన్ సౌకర్యం లేదని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమ ఇళ్లకు నేరుగా మంచినీటి సరఫరా కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పండాల సతీష్ గౌడ్ వెంటనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో జలమండలి అధికారులను సంప్రదించి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. వారి చొరవతో తాజాగా నాలుగు నూతన మంచినీటి పైపులు ఏర్పాటు చేయడంతో ఆ వీధిలోని ఎనిమిది గృహాలకు నేరుగా మంచినీటి సరఫరా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా గురువారం పండాల సతీష్ గౌడ్ స్థానిక గృహ యజమానులతో కలిసి పనులను క్షేత్రస్థాయి లో పరిశీలించారు. పైప్‌లైన్ పనుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. "పదవిలో ఉన్నా.. లేకున్నా సమస్యల పరిష్కారానికి ముందుంటున్నారు." ఈ సందర్భంగా స్థానిక గృహ యజమానులు మాట్లాడుతూ.. "పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజల సమస్యలను పట్టించుకుంటూ, పిలిచిన వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న పండాల సతీష్ గౌడ్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మురుగునీటి పారుదలతో పాటు మంచినీటి సమస్యను కూడా పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గృహ యజమానులు, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలపై వేధింపులు..

### పీహెచ్‌సీ వైద్యాధికారిపై 31 మంది ఆశా వర్కర్లు ఫిర్యాదు!


### 20 ఏళ్లుగా సేవలందిస్తున్న తమను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపణ

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 13(క్రైమ్ మిర్రర్):** గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉన్నతాధికారులను ఆశ్రయించారు. పీహెచ్‌సీలో పనిచేస్తున్న 31 మంది ఆశా కార్యకర్తలు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆశా కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారు. సుమారు 20 ఏళ్లుగా వైద్య ఆరోగ్యశాఖకు సేవలందిస్తున్న తమపై ప్రస్తుతం పని ఒత్తిడి, మానసిక వేధింపులు పెరిగాయని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విధుల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులుగుండాల పీహెచ్‌సీకి సంబంధించిన విధుల నిర్వహణలో తమకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాల్సిన అధికా రులు, తమపై ఒత్తిడి పెంచుతున్నారని ఆశా కార్యకర్తలు ఆరోపించారు. దీంతో విధులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించాలితమ ఫిర్యాదుపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావా లని ఆశా కార్యకర్తలు కోరుతున్నారు. గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న తమ సమస్యలను పరిష్కరించి, విధులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595


# ప్లాస్టిక్ వ్యర్థాలపై మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

### నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్



**వనపర్తి ఆగస్టు 13 క్రైమ్ మిర్రర్:** ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ ఆదేశించారు. పెబ్బేరు పట్టణంలోని ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని, మౌలిక వసతుల ఏర్పాటును అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత మున్సిపల్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అలాగే, కేంద్రానికి అవసరమైన ఫెన్సింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మిగిలిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, నిర్వహణకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ, డీఆర్‌డీఏ, పెబ్బేరు మున్సిపల్ కమిషనర్, ఏఈ పంచాయతీరాజ్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## పోతిరెడ్డిపల్లి పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు13/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం గురువారం రోజు 1994–95; 1995–96 బ్యాచ్ 30 వసంతాల పోతిరెడ్డిపల్లి పాఠశాల తరగతుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నాగార్జున్,ప్రస్తుత గ్రామ సర్పంచ్ మరియు విద్యా వాలంటరీగా పనిచేసిన నాగుల సత్యనారాయణ యాదవ్, విద్యావాలంటీర్ టీచర్స్ నాగుల ఆనంద్ యాదవ్ మరియు నాగుల సింహాద్రి యాదవ్, కన్నెబోయిన సత్యనారాయణ యాదవ్, మరియు స్థానిక ప్రైమరీస్కూల్ హెడ్మాస్టర్ రామకృష్ణ, నాగుల ఉపేందర్ యాదవ్ సబ్ ఇన్స్పెక్టర్, పూర్వ విద్యార్థులు మరియు జక్కు సత్తిరెడ్డి,టీచర్స్ నాగుల మహేందర్ యాదవ్, కోలా మల్లేషం, సంపత్ రెడ్డి, నాగయ్య, రేణుక, నాగుల రాజేశ్వరి, మెట్టు రేణుక, కోల పద్మజ బిక్షం తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చండూరులో నిర్మాణం కానున్న అత్యాధునిక బస్ షెల్టర్

### నేడు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




చండూరు,క్రైమ్ మిర్రర్:చండూరు చౌరస్తాలో అత్యాధునిక బస్ షెల్టర్ ను సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నిర్మించనున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. శుక్రవారం ఇందుకు సంబంధించి శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రంలో మరెక్కడ లేని విధంగా ఓ మోడల్ బస్ షెల్టర్ నిర్మాణం ఇక్కడ జరుగనుంది. 16 పొడవు 30 వెడల్పుతో ఈ బస్సు సెల్టర్ నిర్మాణం కానున్నది. మంచినీటి సదుపాయం, ఫ్యాన్లు,విద్యుత్ దీపాలు ఇలా అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు. గత కొన్నాళ్లుగా చండూరు చౌరస్తాలో బస్ షెల్టర్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. షెల్టర్ లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. కానీ ఎట్టకేలకు వారి కోరిక తీరుతుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పనులను గురువారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ,కమిషనర్ ఎల్.మల్లేశం, కౌన్సిలర్ కటకం రమేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఐయితరాజు మల్లేష్ తదితరులు పర్యవేక్షించారు.

## పాపిరెడ్డినగర్ బస్తి సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే సమక్షంలో చంద్రారెడ్డి సీఎంసి కమీషనర్ కు వినతి



**కూకట్ పల్లి, ఆగస్టు 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి జోన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని పాపిరెడ్డినగర్ లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ పాపిరెడ్డినగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ సమక్షంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన కు వినతిపత్రాన్ని అందిస్తూ విజ్ఞప్తి చేసారు. అందులో ప్రధానంగా బస్తి లోని రోడ్ నే.01..బ్లాక్. బి లో రోడ్ నెం.05..బ్లాక్.. సి లి మంచినీటి సమస్య, రోడ్ నెం.01,02 లలో నూతన రోడ్డు వేయాలని, రోడ్ నెం.8.ఎ, 11.జ. ప్రజ్ఞ హై స్కూల్ వద్ద. నిత్యం రైన్ వాటర్ నిలిచిపోయి ఆ మార్గం అస్తవ్యస్తంగా తయారవ్వడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వివరించారు. అదే విధంగా బస్తి లో నిత్యం వీధి దీపాలు సక్రమంగా వేలాగిపోవడంతో రాత్రుళ్ళు ఇబ్బందికరంగా ఉందన్నారు. వెలగని వీధి దీపాలను తొలగించి కొత్తవి వేయడంతో పాటుగా మరికొన్ని కొత్త లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. పైన పేర్కొన్న సమస్యలు పరిశీలించి తక్షణమే పరిష్కరింప చేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డీసీ చాముండేశ్వరి, డిజిఎం శ్రీనివాస్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నాయినేని చంద్రకాంత్ రావు, బస్తి నేతలు నరసింహులు ముదిరాజ్, ఏ.ప్రభాకర్, జిబి. కన్నారావు, మనం ఆంజనేయులు, తాటి కిరణ్, దాకూర్ తిరుపతిరెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డినగర్ బస్తీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**అద్వాన్నంగా ఉన్న రోడ్లకు నూతన సిసి రోడ్లు వేయాలి... త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**వన్డే వన్ డివిజన్ లో ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సమక్షంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (క్రైమ్ మిర్రర్) :** పాపిరెడ్డినగర్ బస్తీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, బస్తీ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని పాపిరెడ్డినగర్ కంటెస్టెడ్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ సమక్షంలో జరిగిన వన్డే వన్ డివిజన్ కార్యక్రమంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజనకు ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్‌పల్లి జోన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వరనగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డినగర్ బస్తీలో చాలా కాలంగా పలు సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వివరించారు. ముఖ్యంగా తాగునీరు, రహదారులు, వర్షపు నీటి నిల్వలు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలను అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు.

**తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

బస్తీలోని రోడ్డు నంబర్ 01, బ్లాక్--బి, రోడ్డు నంబర్ 05, బ్లాక్--సి ప్రాంతాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని చంద్రారెడ్డి తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారని, వేసవితో పాటు సాధారణ రోజుల్లోనూ నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు నిరంత రాయంగా స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



**అధ్వానంగా ఉన్న రోడ్లకు కొత్త రోడ్లు వేయాలి**

బస్తీలోని రోడ్డు నంబర్ 01, 02లు చాలా కాలంగా అధ్వాన స్థితిలో ఉన్నాయని, రోడ్లపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయా రోడ్లను పరిశీలించి నూతనంగా రోడ్లు నిర్మించాలని అధికారులను కోరారు.

**వీధి దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

బస్తీలో అనేక ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదని, దీంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీధర్ రెడ్డి తెలిపారు. చీకటి కారణంగా మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.పనిచేయని వీధి దీపాలను తొలగించి కొత్త దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో అదనంగా మరిన్ని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. రోడ్ నెంబర్ 17 సి బ్లాక్ లో ఎల్ టి లైన్ అస్తమానం చేయబడుతుందని వెంటనే నూతన ఎల్టి లైన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్ నెంబర్ 18 సి బ్లాక్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు కంచెను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని వీధులను పరిశీలించి వెలుతురు సౌకర్యాన్ని మెరుగుపరచాలని విజ్ఞప్తి చేశారు.

**సమస్యలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలి**

పాపిరెడ్డినగర్ బస్తీలోని సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. ప్రజల రోజువారీ జీవనానికి సంబంధించిన తాగునీరు, రోడ్లు, వర్షపు నీటి పారుదల, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల విషయంలో నిర్లక్ష్యం లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బస్తీ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ దృష్టికి తీసుకెళ్లి, కమిషనర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సమస్యలకు అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపుతారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



## అట్టహాసంగా జె ఎన్ టి యు హెచ్ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు

**కూకట్ పల్లి ఆగస్టు 13 (క్రైమ్ మిర్రర్):** జే ఎన్ టి యు హెచ్ స్టూడెంట్ యూనియన్ జేఏసీ చైర్మన్, డి ఎస్ ఎఫ్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎరవెల్లి జగన్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని జేఎన్టీయూ ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు యూనివర్సిటీల ఉన్నత అధికారులు, డైరెక్టర్లు, ప్రొఫెసర్ లు, జర్నలిస్టు మిత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలు నాయకులు హాజరై ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకులు సామాజిక వేత్త కె వి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి నాయకుడిగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఎరవెల్లి జగన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమం మొదలుకొని, విద్యార్థి నాయకుడిగా ఆయన పాత్రను కొనియాడారు. అనంతరం ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ తనపై అభిమానంతో తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మీ అందరి సహాయ సహకారాలతో రాబోయే రోజులలో విద్యార్థుల సమస్యల కోసం మరింత పట్టుదలతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ట్యూబ్‌లైట్ మరమ్మత్తులు చేస్తూ విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తిజిమృతి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ట్యూబ్‌లైన్ మరమ్మత్తులు చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎైసై ?స లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆలీనగర్ డిసెంట్ రెసిడెన్షి ప్రాంతానికి చెందిన సయ్యద్ ఖరీముల్లా హుస్సేనీ(56) తన కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. గురువారం తన ఇంట్లోని ట్యూబ్‌లైట్‌కు మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురైయ్యాడు. దీంతో అక్కడికక్కడే కిందపడి మృతి చెందాడు. ప్రమాదం జరిగిన సమయంలో ఆయన కుమారుడు సయ్యద్ షఫీఉల్లా హుస్సేనీ(30) ఉండడంతో ఆయనకు కూడా తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆటో డ్రైవర్ అదృశ్యం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పనికోసం బయటకు వెళ్లిన ఆటో డ్రైవర్ అదృశ్యమైన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై విశ్వనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వట్టెపల్లి ప్రాంతానికి చెందిన సయ్యద్ బిలాల్(29) ఆటోడ్రై వర్. ఈ నెల 10వ తేదీన ఉదయం ఆటో నడిపించడానికి వెళ్తున్నానని చెప్పి బయలుదేరారు. రాత్రై నా ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టు పక్కల ప్రాంతాలు, స్నేహితుల వద్ద వాకాబు చేశారు. ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బస్తీ బాటలో భాగంగా ఐదు విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్

**ప్రజల సౌకర్యార్థం నార్సింగి హైట్స్‌లో చర్యలు**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా నార్సింగి హైట్స్‌లో ప్రజల సౌకర్యార్థం ఐదు విద్యుత్ స్తంభాలను విజయవంతంగా షిఫ్ట్ చేశారు. వరలక్ష్మి టిఫిన్ సెంటర్ నుంచి ముస్లిం శ్మశాన వాటిక వరకు ఉన్న ప్రాంతంలో ఈ పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నార్సింగి చైర్మన్ కోట వేణుగౌడ్ పాల్గొని పనులను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ స్తంభాలను సరైన ప్రదేశాలకు మార్చడం ద్వారా రాకపోకలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ మణికంత, లైన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, కాంట్రాక్టర్ శ్రీనాథ్, లైన్‌మెన్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అందరూ సమన్వయంతో పనిచేసి స్తంభాల షిఫ్టింగ్ పనులను పూర్తి చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న ఇలాంటి పనులకు స్థానికుల సహకారం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.

## సంక్షోభ సమస్యకు పరిష్కార మార్గం సోషలిజమే

**సీపీఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఆర్థిక మాంద్యానికి, సంక్షోభానికి అంతిమ పరిష్కారం సోషలిజంలోనే దొరుకుతుందని సీపీఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. స్థానిక మంచికంటి భవనంలో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన క్యూబా విప్లవ నాయకుడు ఫిడెల్ క్యాస్ట్రో శత జయంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అమెరికా దేశ సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విధానాల మూలంగానే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం వచ్చిందని ఆయన అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించడం కోసం అమెరికా వివిధ దేశాలపై దాడులు చేస్తోందని, యుద్ధాలకు పాల్పడుతోందని విమర్శించారు. దీంతో సమస్య మరింత బలపడుతోందని ఆయన అన్నారు. సామ్రాజ్యవాదం ప్రోత్సహించిన ప్రపంచీకరణ విధానాల ఫలితంగానే అనేక ప్రపంచ దేశాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. దీని ఫలితంగా మన లాంటి సైతం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నా యని అన్నారు. చదువుకొని సామర్థ్యం కలిగిన యువతకి సరైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సోషలిస్టు విధానాల తో ముందుకు వెళ్తున్న చైనా వంటి దేశాలలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని అన్నారు.ఆర్థిక మాంద్యాన్ని, సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ఆ దేశాలు ముందు పీఠిన నిలుస్తున్నాయని, అలాంటి విధానాలను మన దేశ పాలకులు అవలంబించినప్పుడు మాత్రమే సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐఎం రాష్ట్ర కారదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు,యువత జీవితాలతో చెలగాటమాడుతూ మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వివిధ అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని, ఆ ఒప్పందాలు దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టే విధంగా ఉన్నాయని విమర్శించారు. ఈ ఒప్పందాల మూలంగా దేశ వ్యవసాయ రంగం,పారిశ్రామిక రంగం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని హెచ్చరించారు.అందుకే కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా సీపీఐఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలను, పోరాటాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా సోషలిస్టు క్యూబా విప్లవ నాయకుడు ఫిడేల్ కాస్ట్రో కు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, వై విక్రమ్ మాదినేని రమేష్,మాచర్ల భారతి,మెరుగు సత్యనారాయణ, యర్రా శ్రీనివాసురావు, బండి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయండి

**సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపు**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పార్టీ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. శంషాబాద్ మండల కేంద్రంలో సీపీఐ నాయకులతో కలిసి ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన గోడపత్రికలను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ.. ఉద్యోగులు, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం విధానాలను అనుసరిస్తోందని ఆరోపించారు. సీపీఐ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి 21 వరకు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17న చేవెళ్ల పట్టణంలో యాత్ర ప్రారంభమవుతుందని, కార్యక్రమానికి ఎమ్మెల్సీ నెలికంటి సత్యం హాజరవుతారని వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలని జంగయ్య డిమాండ్ చేశారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, జిల్లాలో విద్యా, వైద్య రంగాలను మరింత అభివృద్ధి చేయాలని కోరారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రహదారులను కూడా తక్షణమే అభివృద్ధి చేయాలని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరిస్తోందని, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చి భారీగా వ్యాపారం చేస్తున్నారని జంగయ్య అన్నారు. వ్యవసాయ భూములు భారీగా తగ్గిపోతే భవిష్యత్తులో ఆహార కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చే సమయంలో ప్రభుత్వం నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరారు. గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, ముత్యాల యాదిరెడ్డి, ఓరుగంటి యాదయ్య, టి. రామకృష్ణ, బుద్ధుల జంగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కావలి నరసింహ, ఎం. ప్రభులింగం, కన్యగారి నరసింహారెడ్డి, ఆర్. యాదగిరి, నీలమ్మ, శేర్లింగంపల్లి మండల కార్యదర్శి కె. చందు యాదవ్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి హైట్స్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పరిశీలన

**నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

గండిపేట(క్రైమ్ మిర్రర్): నార్సింగి హైట్స్ కాలనీలో మెయింటెనెన్స్ వర్క్‌లో భాగంగా చేపడుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ పనులను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి డ్రైనేజీ పైప్‌లైన్ పనుల పురోగతిని పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేలా పనులను పర్యవేక్షించాలని సూచించారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టడంతో పాటు, నిర్ణీత సమయంలోపు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల పూర్తితో కాలనీవాసులకు డ్రైనేజీ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందని తెలిపారు.



# ఆనవాళ్లు చెరిపి... కేజీబీవీ
# ప్రహారీ పేరిట పల్లె ప్రకృతి వనం తొలగింపు

**కాంట్రాక్టర్ నిర్వాహకంపై గ్రామస్తులు ఆగ్రహం**

**మండల పరిషత్ ఆవరణలోని ప్రకృతి వనానికే రక్షణ కరువు..!**

**పాలకీడు మండల కేంద్రంలో ప్రకృతి వనం పై నిర్లక్ష్యం**

**ఏపుగా ఎదిగిన చెట్లు నేలమట్టం**

**పాడైపోతున్న పల్లె ప్రకృతి వనాలు..!**

**పట్టించుకోని అధికారులు... రక్షించాలంటున్న జనం**

**కఠిన చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు, స్థానికుల డిమాండ్**






**క్రైమ్ మిర్రర్,పాలకీడు :** గత ప్రభుత్వం పల్లెల్లో ప్రకృతి ఆహ్లాదాన్ని పంచాలనే ఉద్దేశంతో నిర్మించిన పల్లె ప్రకృతి వనాలు నేడు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. గ్రామీణ ప్రాంతాలకు పల్లె ప్రకృతి వనాలు ప్రతీకలని భావించి దాదాపు లక్షల్లో వెచ్చించి గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలను నిర్మించింది. రంగురంగుల పూల మొక్కలు, వివిధ రకాల అందమైన మొక్కలు ఆహ్లాదాన్ని పంచే పచ్చదనంతో కళకళలాడిన ప్రకృతి వనాలు నేడు ఆనవాళ్లు లేకుండా పోతున్నాయి. వివరాలలోకి వెళితే సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో ఉన్న పల్లె ప్రకృతి వనం గత ప్రభుత్వ హయాంలో గ్రామ పరిధిలో సుమారు అర ఎకరం స్థలాన్ని కేటాయించి, సుమారు రూ,4 లక్షల అంచనా వ్యయంతో వందల మొక్కలతో ఆధునిక హంగులతో అప్పటి పంచాయతీ పాలకవర్గం పల్లె ప్రకృతి వనాన్ని నిర్మించింది. కాగా పల్లె ప్రకృతి వనాన్ని ఆనుకొని ఉన్న కేజీబీవీ ప్రభుత్వ పాఠశాల భవనం ప్రహారీ కోసం ఓ కాంట్రాక్టు గ్రామ పంచాయతీ లో ఎలాంటి అనుమతులు లేకుండా పల్లె ప్రకృతి వనాన్ని జేసీబీ తో తొలగించి ప్రకృతి వనం ఆనవాళ్లు పూర్తిగా తొలగించారు. దీంతో స్కూల్ ప్రహారీ నిర్మాణం సరే పల్లె ప్రకృతి వనం తొలగించడమేంటని గ్రామస్తులు, ప్రకృతి ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రకృతి వనాలపై నిర్లక్ష్యం**

గ్రామాల్లో పచ్చదనం పెంపొందించాలనే ప్రభుత్వ లక్ష్యం కాగితం మీదే మిగిలిపోయిందని స్థానికులు విమర్శిస్తున్నారు. పల్లె ప్రకృతి వనాల సంరక్షణ బాధ్యత గ్రామ పంచాయతీలదే అయినప్పటికీ సర్పంచులు, కార్యదర్శులు, సంబంధిత అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతుంది. ఈ వనాల నిర్మాణానికి ఖర్చు చేసిన లక్షలాది రూపాయల ప్రజాధనం వృథా అవుతుందనే ఆవేదన గ్రామస్థుల్లో వ్యక్తమవుతోంది. ప్రజల పన్నుల ద్వారా వచ్చిన నిధులతో ఏర్పాటు చేసిన వనాలను ఇలా నిర్లక్ష్యంగా వదిలేయడం సరైనది కాదని వారు అంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వనాల పరిస్థితిని పరిశీలించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**నేను ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు**

కాంట్రాక్టర్ కు నేను ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. అనుమతులు లేకుండా సుమారు నాలుగు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పల్లె ప్రకృతి వనాన్ని ధ్వంసం చేయడం నేరం. దీనిపై ఎంపీడీఓ కి పిర్యాదు చేశాను. పోలీసులకు కూడా సమాచారం ఇచ్చాను. ఉన్నతాధికారులు ఆదేశానుసారం తదుపరి చర్యలు తీసుకుంటామని పాలకీడు కార్యదర్శి రాజ్ కుమార్ అన్నారు.

**పాలకీడు కార్యదర్శి రాజ్ కుమార్**



## నిరుద్యోగులు, విద్యార్థులు, యువత సమస్యలపై 18న భారీ దీక్ష

**పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి: సీపీఎం నేతలు**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు, నిరుద్యోగులు, యువత సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న నిర్వహించనున్న భారీ దీక్షను విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. శంషాబాద్‌లో సీపీఎం పార్టీతో పాటు అనుబంధ ప్రజా సంఘాలు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశానికి చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల నాయకులు హాజరయ్యారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై. ప్రణయ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుబ్బాక రామచందర్ హాజరయ్యారు. సీతారాం ఏచూరి 74వ జయంతి, ఫిడెల్ కాస్ట్రో 100వ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక రామచందర్ మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. విద్యార్థులు, యువత తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 18న నిర్వహించనున్న దీక్షకు చేవెళ్ల, షాద్‌నగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల నుంచి విద్యార్థులు, నిరుద్యోగులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్, ప్రజా సంఘాల నాయకులు శ్రీనునాయక్, శేఖర్, శ్రీకాంత్, కృష్ణ, అరుణ్, ప్రశాంత్, కుర్మయ్య, పుల్లారావు, రుద్రాక్ష, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.



## మణికొండ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వాసిరెడ్డి నరేష్ వినతి

**వీధి దీపాలు, రోడ్లు, ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్‌లోని పలు కాలనీల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్ నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మణికొండలోని పలు కాలనీల్లో వీధి దీపాలు సరిగా వెలగకపోవడం, దెబ్బతిన్న రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను వాసిరెడ్డి నరేష్ డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలపై డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ మణికొండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా తిరంగా యాత్ర

**శివరాంపల్లి నుంచి ప్రజాభవన్ వరకు కొనసాగిన దేశభక్తి ర్యాలీ**







గండిపేట(క్రైమ్ మిర్రర్): భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్, తిరంగా యాత్ర కన్వీనర్ సదాల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శివరాంపల్లి పిల్లర్ నంబర్ 294 చౌరస్తా నుంచి ప్రజాభవన్ వరకు ర్యాలీ కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూనిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో ర్యాలీ సాగింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ సమైక్యత, దేశభక్తి భావాలను ప్రజల్లో పెంపొందించాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్కొండ ఇన్‌చార్జ్ వై. శ్రీధర్ హాజరయ్యారు. జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి స్వర్ణలత రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. సుషీ మందిర్ స్కూల్, గాయత్రి కాలేజీ విద్యార్థులు కూడా తిరంగా యాత్రలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటారు. కార్యక్రమంలో కోరని సదానంద్, హరికిషన్, సోల్కర్‌రెడ్డి, బాబురావు, పి.వాసు, బాలకృష్ణ, నర్సింగరావు, రాహుల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పి.రవీందర్, పవన్, పి.సురేందర్, సరితరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పద్మావతి, యాత్ర కో-కన్వీనర్ విజయ్‌యాదవ్, సదాల శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, సుధాకర్‌రెడ్డి, తిరుమలేష్, గణేష్, నారోతం రెడ్డి, రమాకాంత్, మురళి, మహేష్ ముదిరాజ్, రాజారెడ్డి, పి.నరేందర్, భూపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మిగూడ రాజీవ్ గృహకల్పలో వీధి దీపాల మరమ్మతులు

**సమస్యపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులు.. కాలనీవాసుల హర్షం**



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజీవ్ గృహకల్ప ఫేజ్--1లోని 1వ బ్లాక్ నుంచి 34వ బ్లాక్ వరకు పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్ సూచనల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి పనిచేయని వీధి దీపాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టారు. కాలనీలోని పలు బ్లాకుల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన జీహెచ్ఎంసీ సిబ్బంది అవసరమైన మరమ్మతులు చేపట్టి దీపాలను పునరుద్ధరించారు. వీధి దీపాల సమస్య పరిష్కారం కావడంతో రాజీవ్ గృహకల్ప కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యపై స్పందించిన జీహెచ్ఎంసీ అధికారులకు, సహకరించిన ఎమ్మెల్యే టి. ప్రకాష్‌గౌడ్, ప్రేమ్ గౌడ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు జి. తిరుపతిగౌడ్, శరణమ్మ ముదిరాజ్, బండారి యాదగిరి నేత, శ్రీనివాస్ నాయక్, ఎం.డి. రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్‌పై అత్యాచారం.. నిందితుడికి 25 ఏళ్ల జైలు



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 13: మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడు మహమ్మద్ జాకీర్‌బాబాకు 25 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు గురువారం తీర్పునిచ్చింది. న్యాయమూర్తి విశ్వనాథ్ కులకర్ణి దిలీప్‌రావు ఈ మేరకు తీర్పు వెలువరించారు. బాధిత బాలికకు రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. 2020 మే 30న మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. సోషల్ మీడియా ద్వారా బాలికతో పరిచయం పెంచుకున్న జాకీర్‌బాబా.. ఆమెను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. కిడ్నాప్ కేసులో ఐదేళ్లు, పోక్సో చట్టంలోని సెక్షన్ 3, 4 కింద 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. దీంతో మొత్తం 25 ఏళ్ల కారాగార శిక్ష ఖరారైంది. ప్రాసిక్యూషన్ తరఫున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల రంజిత్‌కుమార్ బలమైన వాదనలు వినిపించారు. వాటిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం నిందితుడిని దోషిగా నిర్ధారించింది. కేసు దర్యాప్తులో అప్పటి ఎస్‌హెచ్ఓ శ్రీనివాస్‌రెడ్డి, సీడీఓ అఖిల్, భరోసా లీగల్ ఆఫీసర్ మామిడి కల్పన తదితరులు సహకరించారు.

## రాజేంద్రనగర్‌లో టీబీపై అవగాహన కార్యక్రమం

**టీబీ రోగులకు ఆహార ప్యాకెట్ల పంపిణీ**

**విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ**





గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో టీబీ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా క్షయ వ్యాధి అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో టీబీ రోగులకు 50 ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు టీబీ వ్యాధి, దాని లక్షణాలు, చికిత్స, నివారణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. టీబీపై ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించారు. టీబీ రోగులు క్రమం తప్పకుండా మందులు వాడుతున్నారా లేదా పరిశీలించి, అవసరమైన సమాచారాన్ని వైద్యులు, ఆరోగ్య సిబ్బందికి తెలియజేసే విధంగా వారికి శిక్షణ ఇచ్చారు. టీబీ నిర్మూలనలో యువత కూడా భాగస్వాములు కావాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ తులసి, డీటీసీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ రేఖ, డీఐఓ ఎంఐఎస్‌బీఎస్ డాక్టర్ జాఫర్, డాక్టర్ చేతన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, డీపీఎస్ శ్రీనివాసులు, డీబీపీఎం విల్సన్, విజయ్‌కుమార్, రహీం, నరేష్‌కుమార్, మధుబాబు, కేశవులు, ఏఎన్ఎం అండాలు, ఆశా వర్కర్ మీనా తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టీబీపై అవగాహన కల్పించడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. టీబీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని వైద్యులు పిలుపునిచ్చారు.

# తుమ్మలూరు రెవెన్యూ పరిధిలో తలెత్తుతున్న ‘భూ’వివాదాలు....!

- తుమ్మలూరులో సర్వే నంబర్ 49,50 లో రెండు నెలలుగా ‘భూ ‘తగాదాలు...
- ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా..సర్వే చేయడానికి వచ్చిన రెవెన్యూ అధికారులు...!
- పోలీసులు, రెవెన్యూ అధికారులు ఒకేవర్గానికి కొమ్ము కాస్తున్నారని ఆరోపిస్తున్న భూ యజమానులు...?
- కోర్టులో కేసులు విచారణలో ఉండగా భూమిని ఎలా సర్వే చేస్తారన్న ‘భూ ‘ యజమానులు...
- భూ’ రికార్డులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరిన పట్టదారులు
- నకిలీ పత్రాలతో భూమిని కాజేయాలన్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్...!
- విలేకరులు అడిగిన ప్రశ్నలకు వెనుదిరిగి వెళ్లిపోయిన రెవెన్యూ అధికారులు,పోలీసులు

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని తుమ్మలూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 49, 50 సర్వే నంబర్ లోని భూముల విషయంలో గత రెండు నెలలుగా వివాదాలు నెలకొంటున్నాయి భూమి నాదంటూ.. నాదని ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదులు చేసుకున్నారు.రికార్డులు, కోర్టు ఉత్తర్వులను పరిశీలించిన తర్వాతే సర్వే చేపట్టాలని పట్టాదారులు ప్రసాద్‌రాజు, సురేష్‌రెడ్డి, రామచంద్రబాబు, హరిబాబులు కోరారు. తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే రెవెన్యూ సర్వే అధికారులు భూముల సర్వే చేయడానికి వచ్చారని తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...తమ భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియపై ముందస్తు సమాచారం (నోటీసులు) ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వచ్చారని భూ పట్టాదారులు తెలిపారు. సర్వే నంబర్ 49, 50కి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, భూముల హద్దులు, హక్కులను పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని కోరారు. సర్వే నంబర్ 55కు చెందిన కుందూరు సంతోష్‌రెడ్డి తమ భూమిలో కూడా తనకు భూమి ఉందని ఆరోపించారు..ఈ విషయమై పై పోలీసు, రెవెన్యూ అధికారులను ఆశ్రయించడంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు.సర్వే నంబర్లు 49, 50లోని భూములను తాము గత 15 ఏళ్లుగా అనుభవిస్తున్నామని పేర్కొన్నారు.సర్వే నంబర్ 55కు సంబంధించి 2023లో హైకోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చినట్లు పట్టాదారులు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత కోర్టు ఉత్తర్వులు, రెవెన్యూ రికార్డులు, భూములకు సంబంధించిన పత్రాలను పరిశీలించిన తర్వాతే సర్వే



ప్రక్రియపై అధికారులు ముందుకు వెళ్లాలని కోరారు.భూములకు సంబంధించి ఎవరికైనా హక్కులు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత పత్రాలతో న్యాయపరంగా పరిష్కరించుకోవాలని పట్టాదారులు అన్నారు.అధికారుల ద్వారా పరస్పరం ఇబ్బందులు కలగకుండా చట్టపరమైన మార్గంలో సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.తమ భూముల విషయంలో రెవెన్యూ అధికారులు రికార్డుల ఆధారంగా నిబంధనల ప్రకారం వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. సర్వే చేయడంలో రెవెన్యూ అధికారుల కన్నా పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారులు ఎవరూ లేకున్నా రెవెన్యూ సిబ్బంది హడావుడిగా భూములపైకి రావడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎంతోమంది రైతులు నెలలు తరబడి సర్వే కోసం ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పనులు కానీ పరిస్థితి ఉన్న ఇప్పుడు మాత్రం ఎవరో బడా బాబుల కోసం హడావుడిగా ఏకంగా మహేశ్వరం రెవెన్యూ యంత్రాంగం, పోలీస్ సిబ్బంది పనిచేయడం పట్ల స్థానిక ప్రజలకు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలే ఇక్కడ ఏం జరుగుతున్నది ఈ భూమిపై బడా బాబుల కన్ను పడిందా...? కన్ను పడితే



భూమి స్వహ కావాల్సిందేనా..?అని అనుమానాలు కలుగుతున్నాయి ఎందుకంటే ఈ భూమిపై కోర్టు స్టే వున్నప్పటికి భూములోకి సర్వే చేయడానికి అనుమతి లేదన్న విషయం తెలిసి కూడా రెవెన్యూ సిబ్బంది పోలీసుల బలగాలతో సర్వే కోసం రావడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సర్వే కోసం కందుకూరు ఆర్డీవో అనుమతులు ఇచ్చారా...? లేక ఎవరి అనుమతులు లేకుండానే సర్వే కోసం వచ్చారా అనే సందేహం కలుగుతుంది. మీడియా వారు వేసిన ప్రశ్నలకు రెవెన్యూ సిబ్బంది పోలీసులు పొంతన లేని సమాదానాన్ని ఇచ్చారని అన్నారు. ఇదంతా చూస్తే ఇక్కడ పెరుగుతున్న భూముల రేట్లపట్ల బాడ బాబుల కన్ను పడి భూములను స్వాహ్ చేయాలని చూస్తున్నారని భూ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మాకు అనుకూలంగా కోర్టు తీర్పు కూడా వచ్చిందన్నారు కోర్టు అన్ని విధాలుగా అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందని కానీ ఇక్కడ ఉన్న అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇలాంటి ఇబ్బందులు పెట్టినా న్యాయం కోసం చట్టపరంగా ముందుకు వెళ్తామని అన్నారు.



## మణికొండలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

### మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కాంసెన్సీ ఏ-బ్లాక్ అధ్యక్షురాలు బి. ఇంద్ర, నార్సింగి సర్కిల్ నెక్నాంపూర్ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఎన్. ప్రభావతి, మణికొండ డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సావిత్రి పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆత్మగౌరవం, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళల ముఖాల్లో చిరునవ్వు, వారి జీవితాల్లో ఆనందం తీసుకురావడమే తమ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇందిరమ్మ చీరలను స్వీకరించారు.

## మణికొండలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

### మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: కె. రామకృష్ణారెడ్డి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మణికొండ డివిజన్ పరిధిలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపా లిటీ మాజీ కౌన్సిలర్ కె. రామ కృష్ణారెడ్డి పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్ర మానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఇందిరమ్మ చీరలను స్వీకరించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తూ వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలాల నరేష్, మాజీ కౌన్సిలర్ యాలాల లావణ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ బషీర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎర్పుల కుమార్, లక్ష్మశ్రీ, కాంగ్రెస్ నాయకులు శ్రవణ్‌కుమార్, పుల్లారావు పాల్గొన్నారు. అలాగే మణికొండ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సావిత్రి, ఏ-బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇంద్ర, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన మహిళలకు చీరల పంపిణీ

### మహిళల ముఖాల్లో చిరునవ్వే ప్రభుత్వ లక్ష్యం: లక్ష్మీశ్రీ

గండిపేట(క్రైమ్ మిర్రర్): సీఎం రేవంత్‌రెడ్డి అన్నగారి కానుక కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో అర్హులైన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మశ్రీ పాల్గొని మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మశ్రీ మాట్లాడుతూ.. చీరలు అందుకున్న మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని తెలిపారు. మహిళల ముఖాల్లో చిరునవ్వు చూడటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, యాలాల నరేష్, లావణ్య, మహమ్మద్ బషీర్ , శ్రవణ్, కుమార్, కాంగ్రెస్ నాయకురాలు సావిత్రి, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.



## నెక్నాంపూర్‌లో తాగునీటి సరఫరాకు అంతరాయం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** సింగాపూర్ నుంచి ఖానాపూర్ రిజర్వాయర్‌కు వెళ్లే 1200 ఎంఎం పీఎస్సీ ప్రధాన పైప్‌లైన్‌లో భారీ లీకేజీ ఏర్పడటంతో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుంది. ఈ విషయాన్ని హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు వెల్లడించినట్లు ఏటీఆర్‌డబ్ల్యూఏ, ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్‌డబ్ల్యూఏస్ ఆఫ్ మణికొండ అధ్యక్షులు అర్వపల్లి వంశీ తెలిపారు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా నెక్నాంపూర్ ప్రాంతం మొత్తం తాగునీటి సరఫరా ప్రభావితమవుతుందని తెలిపారు. అలాగే మణికొండలోని నెక్నాంపూర్ వైపు ఉన్న పలు కాలనీలకు, ముఖ్యంగా లలమ్మ గార్డెన్స్ ప్రాంతానికి కూడా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. నీటి సరఫరా అంతరాయం నేపథ్యంలో ఆయా ప్రాంతాల ప్రజలు ముందుగానే అవసరమైన నీటిని నిల్వ చేసుకుని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అర్వపల్లి వంశీ సూచించారు. పైప్‌లైన్ మరమ్మతులు, నీటి సరఫరా పునరుద్ధరణకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తామని తెలిపారు.

## దేశభక్తి స్ఫూర్తితో హర్ ఘర్ తిరంగా ర్యాలీ







గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సులుగే వెంకటేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. హైదర్‌గూడలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ర్యాలీని ప్రారంభించారు. చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మొంద్రా కొమురయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుభాష్ చంద్రబోస్ ఆశయాలను స్మరిస్తూ దేశభక్తి నినాదాల మధ్య ర్యాలీ ప్రారంభమైంది. హైదర్‌గూడ నుంచి జనప్రియ చౌరస్తా మీదుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. మార్గమంతా యువత, ప్రజలు దేశభక్తి నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొంద్రా కొమురయ్య మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని అన్నారు. భారతదేశ భవిష్యత్తు అయిన యువతలో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడం సుధాకర్, జిల్లా పార్టీ సెక్రటరీ విజయ్‌కుమార్, కిరణ్‌చారి, సిద్దేశ్వర్, జయానంద్‌రెడ్డి, కృష్ణ, రాజు, పైల్వాన్ శశికాంత్ శర్మ, వెంకట్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, అమర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాము, భరత్, శ్రీకాంత్, అనురాధ, ఉమా, కొంగల ప్రసాద్, బంటు రమేష్, గుర్ప్రీస్‌సింగ్, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అఖిల్, రాకేష్, కార్తీక్, శేఖర్‌శెట్టి, బిట్కూరి సతీష్, సుల్గే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 500 మంది చిన్నారులతో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

### కేటేదాన్‌లో దేశభక్తి వెల్లువ..

### త్రివర్ణ పతాకాలతో చిన్నారుల సందడి

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా కేటేదాన్‌లో నిర్వహించిన త్రివర్ణ యాత్ర ఘనంగా జరిగింది. సుమారు 500 మంది చిన్నారులు జాతీయ పతాకాలను చేతబూని యాత్రలో పాల్గొని దేశభక్తిని చాటారు. చిన్నారుల చేతుల్లో రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు, భారత్ మాతాకీ జై, వందే మాతరం నినాదాలతో కేటేదాన్ ప్రాంతం మార్మోగింది. యాత్రలో పాల్గొన్న చిన్నారుల్లో జాతీయ స్ఫూర్తి, దేశభక్తి భావాలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమానికి డివిజన్ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ యాదవ్, కో-కన్వీనర్ గుడూరి అంజి ఆధ్వర్యం వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవికుమార్ హాజరై చిన్నారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బీజేపీ మైలార్‌దేవ్‌పల్లి--2 డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలని అన్నారు. నేటి యువత, విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయతా భావాలను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 500 మంది చిన్నారులు ఒకే త్రివర్ణ పతాకం కింద ఏకమవడం దేశ ఐక్యత, జాతీయ సమైక్యతకు ప్రతీకగా నిలిచిందని సురెడ్డి వినయ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన చిన్నారులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటి సెల్ కన్వీనర్ వెంకట్ రమణ గుప్తా , బొమ్మ రాజు నరసింహ, సంతోష్ గౌడ్ , రామ రావు , చంద్ర శేఖర్ , వల్లూరి నిఖిల్ ,సతీష్ కుమార్,రాజేష్ , రాహుల్ , దినేష్ , సాయి కుమార్ , కొండల , శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి






**వనపర్తి ఆగస్టు13 క్రైం మిర్రర్:** పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తిచేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు హాజరై నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులను ఆశీర్వదించి, వారికి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, వారు గౌరవంగా జీవించేందుకు సొంత గూడు కల్పిస్తున్నామని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో, ఇబ్బందులతో జీవించాల్సి వచ్చిందని తెలిపారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీలు ఇచ్చినప్పటికీ తమ సమస్యలను పట్టించుకోలేదని, సంవత్సరాల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా తమకు సొంత ఇల్లు మంజూరు కావడంతో తమ సొంతింటి కల నెరవేరిందని లబ్ధిదారులు తెలిపారు. తమ కుటుంబాలకు సొంత గూడు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, తమ సమస్యను పట్టించుకుని సహకరించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం చేసిన లబ్ధిదారులు అమ్మపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఐదుగురు కుటుంబాలకు సొంతింటి కల సాకారం కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమం, ఆత్మగౌరవంతో కూడిన జీవనం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు పేర్కొన్నారు. "ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు కాదు.. ఒక కుటుంబానికి భరోసా, ఆత్మగౌరవం, భవిష్యత్తుకు పునాది. ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నాం" అని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాధవి వెంకటేశ్వర్ రెడ్డి, ఉపసర్పంచ్ బాబు నాయక్, మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు క్యామ నవనీత రాజు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, పెద్దమందడి మండలాధ్యక్షుడు వెంకటస్వామి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐ.సత్యరెడ్డి, గట్టు యాదవ్, శ్రీనివాసులు, బాలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ బాటలో విద్యానగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** గ్రేటర్ హైదరాబాద్ 123వ డివిజన్ హైదర్‌షాకోట్ పరిధిలోని విద్యానగర్ ఫేజ్--1, ఫేజ్--2లో బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలో విద్యుత్ సంబంధిత సమస్యలను స్థానికులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయడంతో పాటు, విరిగిపోయిన విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలని విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన ఏఈ, బస్తీ బాటలో భాగంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌ను పరిగణనలోకి తీసుకుని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి సహకరించారు. స్థానిక నాయకులు హరీష్‌గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని కాలనీలోని సమస్యలను ఏఈకి సంక్షిప్తంగా వివరించారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సానుకూలంగా స్పందించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు దస్తగిరి, రాములు, రాజు యాదవ్, సాంబ తదితరులు పాల్గొని తమ సమస్యలను తెలియజేశారు. విద్యుత్ స్తంభాల సమస్య త్వరగా పరిష్కరించాలని వారు అధికారులను కోరారు.

# అస్తవ్యస్తంగా మారిన రోడ్డును బాగు చేయాలంటు వినతి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ సర్కిల్ నాదర్గుల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆదిభట్ల వెళ్లే దారి గుంతల మయంగా మారడంతో ఈ దారి గుండా వెళ్లే  వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ఈ దారికి మరమ్మతులు చేపట్టాలంటూ బడంగ్పేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్ర రూపంలో కోరిన భారతీయ జనతా పార్టీ నాయకులు మంత్రి మహేష్. నాదర్గుల్ నుండి ఆదిభట్ల వెళ్లే దారి మొత్తం గుంతలమయంగా మారడంతో ఈ దారిలో వెళ్లే వాహనదారులు ఇబ్బందులతో పాటు, ప్రమాదాల బారిన కూడా పడుతున్నారని, బడంగ్పేట్ లోని దారి మధ్యలో డివైడర్ కోసం వదిలిన స్థలం వలన కూడా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యకు పరిష్కారం దిశగా వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలంటూ డిప్యూటీ కమిషన్ను కోరడం జరిగిందని, దీనిపై ఈ రోడ్డు హైదరాబాద్ గ్రోత్ కారిడార్ పరిశీలనలో ఉందని ప్రస్తుతం ఏం చేయలేమన్న డిప్యూటీ కమిషనర్ వ్యాఖ్యలపై ఈ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయకపోతే ప్రజా ఉద్యమానికి దిగుతామని మంత్రి మహేష్ హెచ్చరించారు.

# శంషాబాద్ ఆటోనగర్‌లో భారీ అగ్నిప్రమాదం





## గుర్తుతెలియని గోదాంలో ఒక్కసారిగా చెలరేగిన మంటలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఆటోనగర్‌లో గురువారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుర్తుతెలియని ఓ గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. గోదాం నుంచి పెద్ద ఎత్తున మంటలు, పొగలు వెలువడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న శంషాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఫైర్ ఇంజిన్లను రంగంలోకి దింపి మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది చర్యలు చేపట్టారు. మంటలు అంటుకున్న గోదాంలో ఎలాంటి సామాగ్రి నిల్వ ఉంచారన్న విషయం ఇంకా తెలియాల్సి ఉంది. అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఆస్తి నష్టం ఎంతమేరకు జరిగిందనే వివరాలు కూడా తెలియాల్సి ఉంది.

# మాదాపూర్‌లో జీషన్ మండి ద్వితీయ వార్షికోత్సవం......



మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : ?మాదాపూర్‌లోని ప్రముఖ జీషాన్ మండి ద్వితీయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ హాజరై, నిర్వాహకులతో పాటు సంస్థ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. మండి నిర్వాహకుడు సయ్యద్ షఫీక్ జగదీశ్వర్ గౌడ్‌కు సాదర స్వాగతం పలికారు. ఆహార ప్రియులకు అద్భుతమైన రుచులను అందిస్తూ జీషన్ మండి అతి తక్కువ సమయంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని జగదీశ్వర్ గౌడ్ కొనియాడారు. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వ్యాపారంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నాణ్యత, రుచికి మొదటి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం నిర్వాహకుల సమక్షంలో కేక్ కట్ చేసి, సిబ్బందికి తినిపించారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రముఖులు, భోజన ప్రియులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి

## బిజెపి పార్టీ పరిగి నియోజకవర్గ ఇన్చార్జి మారుతి కిరణ్ బూనేటి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటిపై వివరణ పథకాన్ని ఎగరవేయాలని బిజెపి పార్టీ పరిగి నియోజకవర్గ ఇన్చార్జి మారుతి కిరణ్ భూనేటి సూచించారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో గురువారం బిజెపి పార్టీ పరిగి పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి, పరిగి మండల అధ్యక్షురాలు శ్రీమతి అనసూయ శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో  ఘనంగా నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా యాత్రలో "  బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి ,బీజేపీ నాయకులు వెన్న ఈశ్వరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారుతి కిరణ్ బూనేటి మాట్లాడుతు త్రిరంగ పతాకము మన దేశ గౌరవానికి ప్రతీక. ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తి నిండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరావేయాలని సూచించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని 'హర్ ఘర్ తిరంగా' స్ఫూర్తితో ప్రతి ఇంటా తిరంగా... ప్రతి గుండెలో దేశభక్తి ఉండాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రామచంద్రయ్య, రాము యాదవ్ , కేశవులు, డి. ఆంజనేయులు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహా, పరిగి మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రంగంపల్లి గ్రామ సర్పంచ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, అశోక్ , రంగంపల్లి గ్రామ ఉపసర్పంచ్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్, మహిళా మోర్చా పరిగి పట్టణ అధ్యక్షురాలు అనూష, జిల్లా మహిళా మార్చనాయకురాలు వాణిశ్రీ గుప్తా, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్పీ శీను, బీజేపీ నాయకులు కంకల్ రవీందర్, కన్నయ్యల రాజు, పోల్కంపల్లి భీమయ్య గారు, జిల్లా కార్మిక సెల్ జాయింట్ కన్వీనర్ జోక సురేష్ బాబు, ప్రభాకర్ గారు, బీజేవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ మనోహర్ గౌడ్ బిజెపి పార్క్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎకరూప దుస్తులు పంపిణీ






క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ఇప్పాయిపల్లి బొట్యా నాయక్ తాండా గ్రామపంచాయతీలలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఇప్పాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సర్పంచి ఎర్రం పోటి మల్లేష్ పీరంపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్పంచి గడ్డం వెంకటయ్య నాయకులతో కలిసి దుస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్యతోపాటు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం అందివ్వడం జరుగుతుందని, అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇప్పాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండ్యానాయక్, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి ఉపసర్పంచ్ వడ్డే చిన్న వెంకటయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి.నర్సింలు వార్డు సభ్యులు వెన్నచేటి అంజిలయ్య, నీల రాఘవేందర్, ఉపాధ్యాయులు శ్రీశైలం, అంగన్వాడి టీచర్ అమృతమ్మ, పీరంపల్లి గ్రామంలో రమేష్, శ్రీనివాస్, వెంకటయ్య ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ పాతబస్తీలో బోనాల ఉత్సవాలు




**నల్గొండ:** ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో నల్గొండ పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు కురిసి పాడిపంటలతో రైతులు ఆనందంగా ఉండాలని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ పట్టణంలోని పాతబస్తీ ముత్యాలమ్మ బోనాలలో వారు ముఖ్య అతిథులుగా  పాల్గొని అమ్మవారి బోనం ఎత్తుకొని ప్రత్యేక పూజలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. 28,29,12 డివిజన్లోని ప్రజలు కులాలకు అతీతంగా బోనాలతో పెద్ద ఎత్తున కదిలారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో  ప్రథమ బోనాల ఉత్సవాలు నల్లగొండ పాతబస్థి నుండే ప్రారంభం అవుతాయని అన్నారు. కులాలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని మహిళలు ఎంతో సంతోషంగా బోనాలను తీసుకొని ర్యాలీలో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ప్రత్యేక ఆకర్షణంగా పోతురాజులు సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పుష్పలత వెంకటేశ్వర్లు గుండెబోయిన, కార్పొరేటర్ నమీద్దిన్, యాదవ సంఘం నాయకులు  పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, గుండెబోయిన మల్లయ్య యాదవ్,మాజీ యూత్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, యూత్ అధ్యక్షులు ఉడుత సైదులు యాదవ్, రాము, కళ్యాణ్ యాదవ్,పేరం మల్లేష్ అధ్యక్షులు యాదవ సంగం ఉడుత అశోక్ ప్రధాన కార్యదర్శి, స్థానిక ప్రజలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాల్‌లోనే అత్యాధునిక వైద్యం.. ఒకేసారి రెండు మోకాళ్ల మార్పిడి

**హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా కార్పొరేట్ స్థాయి వైద్యం.**

**లైఫ్‌స్టార్ ఆసుపత్రిలో విజయవంతమైన శస్త్రచికిత్స**






**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):-** మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి మాల్ పరిసర ప్రాంతాల్లోనే, అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటివరకు క్లిష్టమైన శస్త్రచికిత్సల కోసం, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా.. మాల్‌లోని లైఫ్‌స్టార్ ఆసుపత్రి ఆ అవసరాన్ని తగ్గిస్తూ అధునాతన వైద్య సేవలను అందిస్తోంది. ఇందులో భాగంగా ఒకే విడతలో రెండు మోకాళ్ల మార్పిడి, శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం వైద్య రంగంలో, లైఫ్ స్టార్ ఆసుపత్రి అందిస్తున్న సేవలకు నిదర్శనంగా నిలిచింది. లైఫ్‌స్టార్ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ రమేష్, తన వైద్య బృందంతో కలిసి ఒక రోగికి ఒకేసారి రెండు మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. అత్యాధునిక వైద్య పద్ధతులు, అనుభవజ్ఞులైన వైద్య బృందం సమన్వయంతో, శస్త్రచికిత్సను పూర్తి చేసిన అనంతరం రోగిని వైద్యుల పర్యవేక్షణలో నడిపించడం విశేషంగా నిలిచింది. సాధారణంగా మోకాళ్ల సమస్యలు తీవ్రమైనప్పుడు నడవడంలో ఇబ్బందులు, మెట్లెక్కడం, రోజువారీ పనులు చేసుకోవడంలో అవస్థలు ఎదురవుతుంటాయి. అలాంటి పరిస్థితుల్లో మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్స ద్వారా, రోగుల జీవన నాణ్యతను మెరుగుపరచే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఒకేసారి రెండు మోకాళ్లకు శస్త్రచికిత్స చేసి, అనంతరం రోగిని నడిపించడం రోగి కుటుంబ సభ్యుల్లో ఆనందాన్ని నింపింది.

**విజయవంతమైన వైద్యం.. కుటుంబ సభ్యుల హర్షం**

శస్త్రచికిత్స అనంతరం రోగి నడవగలగడంతో కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు. మాల్ ప్రాంతంలోనే ఇలాంటి అధునాతన ఆర్థోపెడిక్ వైద్య సేవలు, అందుబాటులో ఉండటం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. లైఫ్‌స్టార్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అందించిన సేవలను రోగి కుటుంబ సభ్యులు అభినందించారు. నాణ్యమైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే వైద్య సేవలు అందడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మాల్ లైఫ్‌స్టార్ ఆసుపత్రి నిర్వాహకులు పి. వినోద్‌కుమార్, డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెద్ద స్థాయి శస్త్రచికిత్సలు, అధునాతన వైద్య సేవల కోసం, హైదరాబాద్ వంటి దూరపు ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలను అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రిని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే వైద్య సదుపాయాలను సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో, మాల్ పరిసర ప్రాంత ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది, ఆధునిక సదుపాయాలతో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మాల్ పరిసర ప్రాంతాల్లో ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు, అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి నిర్వాహకులు కోరారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా మోకాళ్ల నొప్పులు, నడవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు, నిపుణులైన వైద్యులను సంప్రదించి తగిన వైద్య సలహా తీసుకోవాలని సూచించారు. మాల్ ప్రాంతంలోనే అత్యాధునిక శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేయడంలో లైఫ్‌స్టార్ ఆసుపత్రి మరో ముందడుగు వేసిందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.



## బీఎస్పీ పార్టీ నాయకుడికి సన్మానం చేసిన దళిత సంఘాలు

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద, నల్లగొండ జిల్లా బీఎస్పీ పార్టీ నుండి నూతనంగా ఎన్నుకోబడిన, నల్ల ప్రసాద్ ను సన్మానించిన దళిత సంఘాలు. ఎంఆర్పీఎస్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, చింతపల్లి గ్రామానికి చెందిన నల్ల ప్రసా గత ఆదివారం, నల్గొండలో జరిగిన బీఎస్పీ జిల్లా సమీక్షా సమావేశంలో, బహుజన్ సమాజ్ పార్టీ నల్గొండ పార్లమెంట్ ఇంచార్జీగా ఎన్నికైన సందర్భంగా, నల్ల ప్రసాద్ ను గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్, ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చెన్నయ్య, మాజీ చింతపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటయ్య, సమాచార ప్రచార సమితి అధ్యక్షులు ఏనుగుల వెంకటయ్య, రాములు, నల్ల ఆంజనేయులు, మొగులయ్య, సురేష్, శ్రీను, కుమార్, జగన్, నాగయ్య, కళ్యాణ్, యాదగిరీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


## చెరువులను సాగర్ నీటితో నింపాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**




**క్రైమ్ మిర్రర్,గరిడేపల్లి :** కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులలో ఒక నాగార్జునసాగర్ తప్ప మిగతా ప్రాజెక్టులన్నీ నిండి సాగుకు నీటిని విడుదల చేస్తుంటే,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకుని సాగర్ ఆయకట్టు పరిధిలోని చెరువులను కుంటలను నింపాలనే సోయి లేకపోవడం బాధాకరం అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగర్ ఆయకట్టు లోని చెరువులను, కుంటలను నింపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సిపిఐ గరిడేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం తాసిల్దార్ శ్రవంతి కి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు పరిధి లో భూగర్భ జలాలు ఎన్నడూ లేనంత విధంగా పడిపోయినాయని, ఆయకట్టు పరిధిలో రైతులు చాలా మంది చెరువులు కుంటలు బావులు బోర్ల కింద సాగు చేసుకున్నారని,భూగర్భ జలాలు తగ్గి పోయినందున వేసిన పంటలు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని, త్రాగు నీటికి కూడా ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున, శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీటిని తీసుకొని చెరువులను,కుంటలను నింపితే భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉన్నందున, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వెంటనే చెరువు కుంటలను నింపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర పాలకులకు దీటుగా తెలంగాణ రైతుల హక్కులను కాపాడాలని వారి బాగోగులు చూడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి,చెవ్వ ఎంకన్న, తిరగమల్ల కిరణ్,పోకల ఆంజనేయులు,కుందూరు వెంకటరెడ్డి, జొన్నలగడ్డ తిరపయ్య, షేక్ సుభాని,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మానసిక పరిస్థితి సరిగ్గా లేని వ్యక్తి అదృశ్యం



గండిపేట(క్రైమ్ మిర్రర్): మానసిక పరిస్థితి సరిగ్గా లేని వ్యక్తి చికిత్స నిమిత్తం వచ్చి కనిపించకుండాపోయాడు. ఈ సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎసై ?స విశ్వనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్ర గుల్బర్గాకు చెందిన షంషుద్దీన్‌కు మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతూ ఎర్రగడ్డ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి తన కుమారుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తల్లి తీసుకువస్తుంది. ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌కు వచ్చి శాస్త్రీపురంలోని తన బంధువు ముంతాజ్ ఇంట్లో బస చేశారు. 11వ తేదీన సాయంత్రం కొద్ది సేపు బయటకు వెళ్లి వెంటనే తిరిగి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అయితే అతను తిరిగి ఇంటికి రాలేదు. అనంతరం ఆచూకీ కోసం చుట్టు పక్కల ప్రాంతాలు, అతనికి తెలిసిన ప్రదేశాలలో వెతికినప్పటికి ఆచూకీ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరోగ్యకేంద్రం మరమత్తులేనా..! 30 పడకలు మునుగోడు ప్రజల కలేనా..?



**మునుగోడు ఆరోగ్య కేంద్రం మరమ్మతులకే పరిమితమా**

**30 పడకల ఆస్పత్రి కల నెరవేరేది ఎప్పుడు..?**

**ఎమ్మెల్యే గారు జర పట్టించుకోండి అంటున్న ప్రజలు**

**సుదీర్ఘ నిరీక్షణకు తెరపడేన**

**సరిపడా స్థలం ఉన్న,,,నిర్మాణ జాడలేదయే**

**పరిశీలనకే పరిమితమా**





**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. 'అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉందన్న చందంగా' మునుగోడు మండల ప్రజల వైద్య పరిస్థితి తయారైంది.అరకొర వసతులతో ఉన్న ఆస్పత్రిలో రోగులు నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.స్థానికంగా నూతన ఆస్పత్రి భవనం నిర్మించడానికి సరిపడా స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు నిర్మాణం చేపట్టకపోవడం శోచనీయం. నియోజకవర్గ,మునుగోడు మండల ప్రజాప్రతినిధులు, స్థానిక ఎమ్మెల్యేకు, ఉన్నత అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యంగా మారింది. అధికారులు కేవలం పరిశీలనలకే పరిమితమవుతున్నారే తప్ప, ఆచరణలో అడుగు ముందుకు పడటం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**6 పడకలతోనే సరిపెట్టుకోవాలా..?**

ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనానికి అరకొరగా మరమ్మత్తు పనులు మాత్రమే చేపడుతుండటంతో... మునుగోడుకు 30 పడకల ఆస్పత్రి మంజూరు కానట్లేనా? ఇకపై కూడా ఈ 6 పడకలతోనే సర్దుకుపోవాలా? అనే అనుమానాలు, చర్చలు స్థానిక ప్రజల్లో ముమ్మరంగా సాగుతున్నాయి.

**ఎమ్మెల్యే గారూ... ప్రత్యేక శ్రద్ధ చూపండి.!**

మునుగోడు ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందాలంటే వెంటనే 30 పడకల ఆస్పత్రి నిర్మాణం అత్యవసరం. కావున స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరియు సంబంధిత ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్వయంగా సందర్శించి, ఇక్కడి పరిస్థితులను పరిశీలించాలి. నూతన 30 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలి. మునుగోడు నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించి మెరుగైన వైద్య వసతులు కల్పించాలని మునుగోడు మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కూకట్ పల్లి లో ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**గల్లీ నుంచి ఢిల్లీకి పంపించిన ఘనత కూకట్ పల్లి దే**

**కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని మంత్రి శ్రీధర్ బాబుకు సూచన**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనతో కూకట్‌పల్లిలో అభివృద్ధికి కొత్త శకం**

**కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్‌పల్లి, ఆగస్టు 13 (క్రైమ్ మిర్రర్):** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి ప్రజయ్ అపార్ట్మెంట్స్ రోడ్, గోకుల్ ప్లాట్స్ వద్ద ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ , స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని చెప్పారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో గృహ నిర్మాణ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ వంటి నిర్మాణాల ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన నివాస సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కూకట్‌పల్లి నియోజకవర్గం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ శంకుస్థాపన కూకట్‌పల్లి ప్రజలకు ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన గృహ వసతి కల్పించడంతో పాటు నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని చెప్పారు.కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సహకారానికి బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూకట్‌పల్లిని మరింత అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.